PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

303847

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ మంగళవారం 12-12-1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 246, 6 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ప్రెస్ జుడ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

ఆంధ్రపత్రిక చందా వివరాలు
విజయవాడపేపర్ మార్కెట్ (ఆదివారపుసంచికతోసహా)

	పేపెంటుద్వారా రూ.పై.	పోస్టుద్వారా రూ.పై.
సంవత్సరపు చందా	64·50	73·00
అర్ధ సంవత్సరం	32·25	36·50
3 నెలల చందా	16·50	18·25
నెల చందా	5·50	6·25

వినండి!
14-12-72 రాత్రి 9-30 గం. కు ఆకాశవాణి వివిధ భారతి విజయవాడ (బి) హైదరాబాదు (సి) కేంద్రములలో సుందరం మూవీస్‌వారి
ఊరికి ఉపకారి
చిత్రం ప్రత్యేక రేడియో కార్యక్రమం మీ అభిమాన నటుడు శ్రీ చలంగారి వ్యాఖ్యానంతో వినండి.

ఆంధ్రమంత్రుల రాజీనామాపై నిర్ణయం కాంగ్రెస్ అధ్యక్షునికి వదిలివేత

ముఖ్యమంత్రి ప్రకటన: బిల్లు ఇంకా ఖరారు కాలేదని వివరణ

5వ తేదీన వచ్చిన ముసాయిదా బిల్లు కాపీని ఉప ముఖ్యమంత్రికి ఇచ్చినట్లు శ్రీ పి. వి. వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 11:

తొమ్మిదిమంది ఆంధ్ర మంత్రుల రాజీనామా వ్యవహారం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాల్‌శర్మకు విడిచిపెట్టబడిందని ముఖ్యమంత్రి శ్రీ పి వి. నరసింహారావు ఇవాళ ఉదయం ఇక్కడ ప్రకటించారు.

ఢిల్లీనుండి తిరిగి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, తొమ్మిదిమంది ఆంధ్ర మంత్రుల రాజీనామాల విషయంలో ఏ విధమైన ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి నిరాకరించారు.

మంత్రుల రాజీనామా తదుపరి చర్య ఏమిటని ముఖ్యమంత్రిని ప్రశ్నించగా "ప్రధానంగా నేను బయట ఉన్నవారిని (మంత్రులను) కలుసుకుంటాను. తరువాత కొంత సేపు నిద్రపోతాను" అని చమత్కార ధోరణిలో బదులు చెప్పారు.

పార్లమెంటులో ప్రవేశపెట్టబోయే ముసాయిదా బిల్లు పది రోజుల క్రితమే హైదరాబాద్ వచ్చిందని, దానిని ముఖ్యమంత్రి ఆంధ్ర మంత్రులకు చూపలేదని ఒక పత్రికలో వచ్చిన వ్యాఖ్యానం గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని రాగా, ఆయన ఇలా అన్నారు: "మమ్ములను కొన్ని అంశాలకు సంబంధించిన సమాచారం కోరుతూ ఢిల్లీనుంచి కొంతకాలం క్రితం టెలిప్రింటర్‌లో సుదీర్ఘమైన లేఖ వచ్చింది. అందుకు సంబంధించిన సమాచారం తీసుకుని మన అధికారులు అక్కడకు వెళ్లారు. మరల కొంత సమాచారం అడిగారు. దానిని కూడా తీసుకువెళ్లడం జరిగింది.

"క్రికెట్ పోటీ లోజన (డిశంబర్ 5) ఒక తాత్కాలిక ముసాయిదా మాకు అందింది. క్రికెట్ ఆట మూలంగా మేము దానిపై చర్చను మరుసటి రోజు సాయంత్రానికి వాయిదా వేయవలసి వచ్చింది. మరునాడు నేను ఈ విషయం చర్చించడం కోసమై ఉప ముఖ్యమంత్రికి ఫోన్ చేశాను. ఆయన ఢిల్లీ వెడుతున్నట్లు నాకు తెలుపబడింది. అప్పటికే కొంచెం సేపు ఆయన, నేను ఉభయులం కలుసుకోవాలని నేను భావించాను. తర్వాత ఆయన నా వద్దకు వచ్చారు. ఇదిలా ఉండగా, నేను అదనపు ప్రధాన కార్యదర్శికి ఫోన్ చేసి, బిల్లు ముసాయిదా రెండు ప్రతులు తీసుకురమ్మని చెప్పాను. ఒకటి నా కోసం, రెండవది ఉప ముఖ్యమంత్రి కోసం. ఎందుచేతనంటే నేను కూడా బిల్లు ముసాయిదా చూడలేదు. అదనపు ప్రధాన కార్యదర్శి రెండు ప్రతులు తెచ్చారు. అందులో ఒకదానిని నేను ఉప ముఖ్యమంత్రికి ఇచ్చాను.

"మరునాడు ఢిల్లీ చేరాక మేము ఈ విషయం మాట్లాడుకోవచ్చుననే దృష్టితో ముసాయిదా బిల్లు ప్రతిని తమ వద్ద ఉంచుకోవలసిందిగా నేను ఉపముఖ్యమంత్రికి చెప్పాను. నేను చెప్పినట్లుగా తయారవుతున్న ముసాయిదాలో అది ఒకటి. నాకు తెలిసినంత వరకు తుది ముసాయిదా సిద్ధం కాలేదు.

బిల్లుకు ఇంకా తుది మెరుగులు ఇవ్వబడుతున్నాయని, దానిని పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే ప్రవేశపెట్టి ఆమోదిస్తారని భావించబడుతున్నదని ముఖ్యమంత్రి తెలిపారు.

ఆంధ్ర మంత్రులపట్ల వ్యవహరించే తీరు

"మీరు తొమ్మిదిమంది ఆంధ్ర మంత్రుల పట్ల వ్యవహరిస్తున్న తీరుకు వారు చుకన పడుతున్నట్లు వచ్చే వార్తలపై వ్యాఖ్యానించండి" అని ముఖ్యమంత్రిని అడుగగా, తాము అటువంటి పత్రికా వార్తలను చూడలేదని ఆయన బదులు చెప్పారు. "వీటన్నిటిలోకి నన్ను ఈడవకండి" అని ఆయన అన్నారు.

ముసాయిదా బిల్లు సకళ్లు మూడు మాత్రమే ఇక్కడకు వచ్చాయని, అందులో ఒకదానిని అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. ఖాదర్ తమవద్ద ఉంచుకున్నారని ముఖ్యమంత్రి వివరించారు.

తెలంగాణా జిల్లాలలో ఆంధ్ర కుటుంబాలపై దమనకాండ జరుగుతున్నట్లు వస్తున్న వార్తలు గురించి ముఖ్యమంత్రిని ప్రశ్నించగా, ప్రభుత్వం ఈ సందర్భంలో సముచిత చర్యలు తీసుకుంటున్నదనీ, కలెక్టర్లను, పోలీసు సూపరింటెండెంట్‌లను అప్రమత్తం చేయడం జరిగిందనీ, వారు గట్టి చర్యలు తీసుకుంటున్నారనీ ఆయన చెప్పారు.

ఆంధ్రులు నివసించే కొన్ని ప్రాంతాలలో పోలీసులు చిన్న సందులలో కూడా గస్తీ తిరుగుతున్నారని ముఖ్యమంత్రి తెలిపారు.

బదిలీలు ఆడిగి తెలంగాణా విడిచిపోవలసిందిగా ఆంధ్ర ఉద్యోగులను కోరడం తెలంగాణా ఉద్యోగుల ఆందోళనలో భాగమని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా "ఆ విషయం తాము చూస్తామని" ఆయన చెప్పారు.

ఆంధ్ర ప్రాంతంలో ఉద్యమం స్వార్థ ప్రయోజన వర్గాలు రేకెత్తించినట్లు మీరు ఇప్పటికీ భావిస్తున్నారా? అని ప్రశ్నించగా, ముఖ్యమంత్రి నిముషం సేపు ఆలోచించి, సమాధానం ఇవ్వడానికి నిరాకరించారు.

పత్రికా గోష్ఠి అనంతరము ముఖ్యమంత్రి కొంతమంది విద్యార్థులను కలుసుకొనడానికి లాన్స్‌లోకి వెళ్లారు. విద్యార్థులు "ముఖ్యమంత్రి జిందాబాద్", పంచసూత్ర పథకం జిందాబాద్", ప్రభాకరరెడ్డి (రవాణా మంత్రి) జిందాబాద్" అని నినాదాలు చేశారు.

పదవులకు రాజీనామా చేసిన తొమ్మిదిమంది ఆంధ్ర మంత్రులు విమానాశ్రయంలోగాని, ముఖ్యమంత్రి నివాసం వద్దగాని ఆయనను కలుసుకోలేదు.

మంత్రులతో చర్చ

హైదరాబాద్, డిసెంబరు 11: ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు యివ్వాళ ఢిల్లీ నుండి తిరిగి వస్తున్న పిదప తెలంగాణ మంత్రులతోను, ఆంధ్ర ప్రాంతానికి చెందిన మంత్రులు శ్రీ మందలి వెంకటకృష్ణారావు, శ్రీ భట్టం శ్రీరామమూర్తి గార్లతోను కొంతసేపు సమాలోచనలు జరిపారు.

ముఖ్యమంత్రి ఢిల్లీనుంచి తిరిగివచ్చినప్పుడు ఆయన నివాసం వద్ద అనేకమంది స్వాగతం ఇచ్చారు.

మంత్రి శ్రీ సుబ్బారావు

సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు డిసెంబరు 13వ తేదీన ఇక్కడనుంచి హావుడా ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి రాజమండ్రి వెడతారు.

విజయవాడ, డిశంబరు 11: ఆంధ్ర లోని కార్యకర్తలందరు 12వ తేదీన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం గుర్తింపుకై జరుగు పూర్వోద్యమం సంకల్పించారు. ఈ పూర్వోద్యమంలో విధిగా పాల్గొని ప్రజాభీష్టాన్ని కేంద్రప్రభుత్వానికి తెలియజేయవలసినదిగా, కృష్ణాజిల్లా ఆంధ్ర సేన అధ్యక్షుడు శ్రీ మికిరారిసేనీ నందివర్దనరావు కోరుతున్నారు.

11 వ తేదీ మధ్యాహ్నం విజయవాడలో జూనియర్ ఇంజనీర్ల ఊరేగింపు దృశ్యం.

శ్రీ బి. వి. ప్రకటన

రాజీనామాలపై ఒకటి రెండు రోజుల్లో ఖచ్చితమైన నిర్ణయం

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, డిశంబరు 11: "మా రాజీనామాలు ఆమోదించినా, ఆమోదించకపోయినా ఒకటి రెండు రోజులలో దృఢమైన నిర్ణయం తీసుకొనగలము. ప్రజల అభిప్రాయాల కోసం పోరాడడానికి ప్రజల మధ్యనే ఉంటాను. ఏ పరిస్థితులలోను ఆంధ్రుల శ్రేయస్సుకు భంగం కలగనివ్వను" అని ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడిచ్చట చెప్పారు.

జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు రిలే నిరాహారదీక్ష పూనుకున్న శ్రీ బి.రామనాథరెడ్డి, డి. వి. రాఘవరెడ్డి (ఉస్మానియా కాలేజి) శ్రీ ఆర్. మోజెస్, శ్రీ ఎస్.జాకోబ్(ఆర్ట్స్ కాలేజి) గారలతో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ "మీ లక్ష్యం న్యాయమైనది. మీకు జయం కలుగుగాక" అని అన్నారు. మీ ఉద్యమంలో మీతోబాటుగా నేను ఉన్నాను అని కూడా చెప్పారు.

జిల్లా ఎన్. జి. ఒ. ల సంఘం అధ్యక్షులు శ్రీ కాశీ విశ్వనాథం ఆంధ్రుల శ్రేయస్సునకు ఉపముఖ్యమంత్రి తీసుకున్న స్థానంతో కూడిన వైఖరికి అభినందనలు తెలియజేస్తూ రాష్ట్రంలోని నాలుగు లక్షల ఎన్. జి. ఒ. లు, ముక్కోటి ఆంధ్రుల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. దీనికి సమాధానంగా ఉప ముఖ్యమంత్రి ఒకటి రెండు రోజులలో ఖచ్చితమైన నిర్ణయానికి తాము రాగలమన్నారు.

ఆంధ్ర ఉద్యమాన్ని స్వప్రయోజన పరులు, ఆశలు కోల్పోయిన భూస్వాములు కొనసాగిస్తున్నారని ఒక తెలంగాణా మంత్రి చేసిన ప్రకటనను గురించి శ్రీ సుబ్బారెడ్డి ప్రస్తావిస్తూ, ఇది దురుద్దేశ్యంతో కూడిన ప్రకటన అని ఖండించారు. ఈ ఉద్యమానికి విద్యార్థులు, ఉద్యోగులు నాయకత్వం వహిస్తున్నారని, ఇందులో భూస్వాములుగాని స్వప్రయోజనపరులుగాని లేరన్నారు.

ముల్కీ నిబంధనలు గతం నుంచి అమల్ జరపాలని తెలంగాణా ఎం. పి. లు చేస్తున్న వాదనను ఉపముఖ్యమంత్రి తిరస్కరించారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ సుబ్బారెడ్డిగారు ఇక్కడ నుంచి బయలుదేరి కోయిలకుంట్ల వెళ్లారు.

పి. టి. ఐ. విలేఖరి కింది విధంగా తెలియజేస్తున్నాడు.

ముల్కీరద్దుకోసం స్థానిక విద్యార్థులు రిలే నిరాహారదీక్షకొనసాగిస్తున్న శిబిరంవద్ద జరిగిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ ముల్కీరద్దు సమస్య పెద్దల యోచనలో వుందని, అందువల్ల ఇలాంటి సమ్మెలు అవసరంలేదన్నారు ఒకవేళ విద్యార్థులు, యువజనులు ఆందోళనలు కొనసాగించినా, అది శాంతియుతంగా జరగవలసి వుంటుందని సలహా ఇచ్చారు.

ఎన్. జి. ఒల విజ్ఞప్తి

కర్నూలు, డిసెంబరు 11: తెలంగాణాకు ప్రత్యేకబడ్జెట్, రక్షణల విషయంలోను, రక్షణలు ఎప్పటినుంచి అమలు జరుగుతాయన్న విషయంలోను కాలవ్యవధి గురించి వివరణలు పొందలేకపోయినందున తాము తొమ్మిదిమంది మంత్రులము రాజీనామాలను కాంగ్రెసు అధ్యక్షునికి సమర్పించామని ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నిన్న ఇక్కడ ఎన్. జి. ఒ. ల ప్రతినిధులతో చెప్పారు.

ఆంధ్ర ప్రాంతంలో ముల్కీ వ్యతిరేకాందోళనకు నాయకత్వం వహించవలసిందిగా ఎన్. జి. ఒ. ల ప్రతినిధులు శ్రీ సుబ్బారెడ్డికి విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమ సమన్వయానికి

తెన్నేటి, లచ్చన్న, జూపూడి మరి ఇద్దరు అధ్యక్షులుగా కేంద్ర మండలి

విద్యార్థులకు సముచిత ప్రాతినిధ్యం: పలువురు ఎం.ఎల్.ఎ.లు సహా 28 మందితో కార్యవర్గం ఏర్పాటు: శాంతి మార్గంలో ఉద్యమం ఉధృతి

విజయవాడ, డిసెంబరు 11: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమాన్ని సమన్వయం చేసి ఏకోన్ముఖంగా ఉధృతంచేసే లక్ష్యంతో ఆంధ్రమహాసభలు నేటి పుదయం శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, గౌతు లచ్చన్న, ఎన్. శ్రీనివాసులురెడ్డి, జూపూడి యజ్ఞనారాయణ లతోపాటు మరి ఇద్దరు విద్యార్థి ప్రతినిధులు గల అధ్యక్ష వర్గాన్ని ప్రకటించారు.

కేంద్ర కార్యాచరణ మండలికి పై అధ్యక్ష వర్గంలో సభ్యులైన శ్రీ గౌతు లచ్చన్న కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

నలభైరెండు దినాలుగా ఉద్యమాన్ని సాగిస్తున్న విద్యార్థిలోకం యొక్క ప్రాముఖ్యతను అవసరాన్ని మహాసభలలో పలువురు ప్రతినిధుల సూచనలమేరకు గుర్తుంచుకొని, ఈ కేంద్ర, కార్యాచరణ సంఘంలో రెండు అధ్యక్ష స్థానాలను, మూడు ఉపాధ్యక్ష స్థానాలను, మూడు కార్యదర్శి స్థానాలను విద్యార్థి ప్రాతినిధ్యంకోసం కేటాయిస్తూ తీర్మానించారు. పై స్థానాలకు పేర్లను భర్తీచేసే బాధ్యత విద్యార్థి సంఘాలపై వుంచారు. ఎం. ఎల్. ఏ. లు శ్రీ నిళ్ళంకరరావు వెంకటరత్నం, శ్రీ సి. వి. కె. రావులు కార్యవర్గంలో వున్నారు.

ఉపాధ్యక్షవర్గంగా ఈ క్రిందివారిపేర్లు ప్రకటించారు: శ్రీ జి. వి. కొండయ్య, శ్రీ నవల సూర్యచంద్రరావు, శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ ఎ.శ్రీరాములు, ఇంకా ముగ్గురు విద్యార్థి వర్గం ఉపాధ్యక్షులుంటారు.

కార్యదర్శులు శ్రీయుతులు తుమ్మల చౌధురి, గుజ్జల గంగాధరరెడ్డి, ఎం. వి. సుబ్బరాజు, కొమరగిరి కృష్ణమోహనరావు, పి. సి. శతపతి, మరి ముగ్గురు విద్యార్థులు.

కోశాధికారిగా శ్రీ ఈలి ఆంజనేయులు వ్యవహరిస్తారు.

దేశం బహుముఖంగా ప్రజ్వరిల్లిన ప్రత్యేక ఆంధ్ర 'ఉద్యమకర్తలకు సంస్థలకు ప్రాతినిధ్యం ఇచ్చే నిమిత్తం సుదీర్ఘంగా చర్చించి రూపొందించిన ఈ కార్యవర్గంలో పలువురు ఎం.ఎల్.ఏ.లు (కాంగ్రెసువారుసహా) వున్నారు 28 మంది దాకా వున్న ఈ పేర్లలో శ్రీయుతులు నడింపల్లి లక్ష్మీనరసింహారావు, పంతులు(గుంటూరు) డాక్టరు టి. వి. యల్. చలపతిరావు (విజయవాడ) ఎం. ఎల్. ఏ.లు, శ్రీమతి శాంతి, శ్రీయుతులు వసంత నాగేశ్వరరావు, కె. ప్రభాకరరావు, రత్న సభాపతి, బి. వెంకటరెడ్డి, ఎం. పి. శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి, ఎం. ఎల్. సి. పి.

(మిగతా 5 వ పేజీలో)

తెలంగాణా ప్రాంతీయ సంఘం సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 11: తెలంగాణా ప్రాంతీయ సంఘం నేడు ఒకటిన్నర గంటల పాటు సమావేశమై, సాయంకాలం 4 గంటలకు వాయిదా పడింది. ఈ సమావేశానికి సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజమల్లు అధ్యక్షత వహించారు.

ముల్కీ సమస్య పరిష్కారానికి ప్రధాని సూచించిన పంచసూత్ర పథకాన్ని గురించి చర్చించాలని కోరుతూ సమావేశం ప్రారంభం కాగానే కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ ఎం.నారాయణరెడ్డి ఒకతీర్మానాన్ని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది.

శాసన సభ్యులు శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ శ్రీ టి. పురుషోత్తమరావు పత్రికలవారితో మాట్లాడుతూ, పంచసూత్ర పథకాన్ని నిరాకరించాని, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానం ప్రతిపాదనతోతాము నోటీస్ ఇచ్చినట్లుచెప్పారు.

మజ్లిస్ శాసన సభ్యుడు శ్రీషఫీదర్ రహ్మాన్ మాట్లాడుతూ, రాజధానిలో సమిష్ట పోలీసుదళం ఏర్పాటు ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ తాము నోటీసుఇచ్చామన్నారు. హైదరాబాద్‌కు, తెలంగాణాకు మధ్య వివక్షత చూపడానికి యీ ప్రతిపాదన ద్వారా ప్రయత్నం జరుగుతోందన్నారు.

కేంద్ర కార్యాచరణ మండలికి

ఉద్యమం నడిపే హక్కులు ఇస్తూ ఆంధ్రమహాసభ తీర్మానం

విజయవాడ, డిసెంబరు 11: ఆంధ్ర మహాసభలలో వచ్చిన పలుసూచనలను కార్యరూపంలో పెట్టడం కేంద్ర కార్యాచరణమండలి కర్తవ్యమని ఆ మేరకు నేటి మధ్యాహ్నం ఆంధ్ర మహాసభల తుది సమావేశం తీర్మానించింది.

అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు ధర్మసంస్థాపనార్థం జరిగితీరాలి. ఇందుకు ప్రతి ఒక్కరు తమకు తాడే ప్రిసీడియంగా భావించి పూనుకోవాలి" అని పిలుపునిచ్చారు.

ఇది కేవలం ముల్కీ సమస్యకాదు. ప్రజలకు ప్రజలకు మధ్య అడ్డుతెరలు కల్పించే అధర్మం ప్రబలింది. ఇది మానవతాహక్కులకు సంబంధించిన సమస్య. విచక్షణ ఆత్మగౌరవం ఉన్నవారంతా "ముల్కీ" వ్యతిరేకిస్తారు, అహింసామార్గంలో ఎంతైనా చేయండి. ప్రస్తుతం లక్ష్యసాధన యిదే పరిమితులు అని ఆయన ఉద్బోధించారు.

"ఎం. పి. లు వాకౌట్ చేయాలి"

నేటి మధ్యాహ్నం మహాసభ తీర్మానంలో మహాసభవారు పార్లమెంట్‌లో పంచసూత్ర పథకంపై రానున్న బిల్లుకు ఆంధ్ర ఎం. పి. లంతా వ్యతిరేకించి వాకౌట్ చేయాలనికోరుతూ తీర్మానించారు.

మరొక తీర్మానంలో సభవారు ప్రభుత్వం సి. ఆర్. పి. ముప్పుగు పోలీసు దళాలు ఉద్యమకారులపై చేస్తున్న దమనకాండను గర్హించారు.

అటు తరువాత కేంద్ర కార్యాచరణ మండలి మనోరమ హోటల్‌లో సమావేశమైంది.

శ్రీయుతులు తెన్నేటి, నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, గౌతులచ్చన్న, జూపూడి, పి. శ్రీరాములు ప్రభృతులు అనేక మంది విద్యార్థి ప్రతినిధులు భావి కార్యక్రమంపై చర్చించారు.

హైదరాబాద్, డిశంబరు 11: జంటనగరాలలోని జిహరంగ స్థలాలు, వీధులలో వ్యాపారులు, శిబిరాలు, పూజగింపులు మొదలయినవి జరపటం, ఇందు కోసం అయిదు నుంచి అంతకుమించి ఒక చోట గుమికూడడాన్ని నిషేధిస్తూ హైదరాబాద్ నగర పోలీసు శాసనంలోని 22 (3) సెక్షన్ క్రింద జంటనగరాల పోలీసు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రత్యేక తెలంగాణాను కోరుతూ శాసనసభ భవనం వద్ద విద్యార్థి ప్రతినిధుల ప్రదర్శన

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక విలేఖరి)

హైదరాబాద్, డిసెంబర్ 11: తెలంగాణాలోని మొత్తం 9 జిల్లాలకు జంటనగరాలకు చెందిన 50 మంది విద్యార్థి ప్రతినిధులు ప్రత్యేక తెలంగాణా ఏర్పాటును కోరుతూ నేటి ఉదయం ఇక్కడ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి శాసన సభా భవనం ముందు ప్రదర్శన జరిపారు. ఆ సమయంలో తెలంగాణా ప్రాంతీయ సంఘం సమావేశం శాసన సభా భవనంలో జరుగుతోంది. విద్యార్థి ప్రదర్శకులు తెలంగాణా మంత్రులకు, శాసన సభ్యులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజమల్లుకు తెలంగాణా రాష్ట్ర విద్యార్థి కార్యాచరణ సంఘం తరపున విద్యార్థులు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

ముల్కీ సమస్యపై ప్రధానమంత్రి ప్రకటించిన పంచసూత్ర పథకం తెలంగాణా ప్రజలకు ఆమోదనీయంకాదని, అందుచేత ప్రత్యేక తెలంగాణాను వెంటనే ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. పంచసూత్ర పథకాన్ని తిరస్కరించి వేర్పాటును బాహాటంగా కోరవలసిందిగా ప్రాంతీయ సంఘానికి విజ్ఞప్తి చేశారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం కనుక ప్రజాభీష్టానికి అనుగుణంగా నడుచుకోవడంలో విఫలమయినట్లయితే, తెలంగాణా మంత్రులు, శాసనసభ్యులు అందరూ రాజీనామా చేయాలని వినతి పత్రంలో గట్టిగా కోరారు.

వినతి పత్రాన్ని అందజేయడానికి ప్రదర్శకులు ముందుకుపోయేందుకు ప్రయత్నించినప్పుడు శాసన సభ ఆవరణ వెలుపల అరగంటసేపు గడబిడ జరిగింది. పోలీసులు విద్యార్థులను అటకాయించారు. ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు బయటకు వచ్చి తమ వినతి పత్రాన్ని తీసుకోవాలని విద్యార్థులు పట్టుబట్టారు. శ్రీ రాజమల్లు, శాసన సభ్యులు బయటకు వచ్చినప్పుడువారు మాట్లాడకుండా విద్యార్థులు అడ్డుకోవడంతో పోలీసులు, విద్యార్థులు స్వల్పంగా హేతన చేసుకొన్నారు. వినతిపత్రం సమర్పించిన తరువాత విద్యార్థులు ఎవరిదారినవారు వెళ్లిపోయారు.

ప్రత్యేకాంధ్ర గ్రహబలం

విజయవాడ, డిసెంబరు 11 ఫీనువరం ప్రతినిధి గోకరాజు శ్రీరామరాజు నేటి ఉదయం ఆంధ్ర మహాసభలలో పాల్గొంటూ తాను లక్షసంవత్సరాలుగా సోషలిస్టునని ప్రజాస్వామ్య వాదినని పేర్కొంటూఅయినా తమకు గ్రహబలం మీదనమ్మకం ఉన్నది. ఆంధ్రదేశం రాశి మీన రాశి. ప్రత్యేక రాష్ట్రం మన ఉద్యమంద్వారా సాధించినట్లయితే వస్తుంది. కాని, ఫిబ్రవరి 13 లోగా రాదని అక్టోబర్ 13 నుంచి ఫిబ్రవరి 13 దాకా గ్రహబలం వక్రంగా ఉందని ప్రకటించారు. మీనం సోషలిస్టులయిన వారందరిని ఉద్యమంలో కూడ గట్టుకోవాలి. రాష్ట్రావతరణ తథ్యం" అన్నారు.

సమైక్య రాష్ట్రంలోనే పిలైన సర్దుబాట్లు

—మంత్రి శ్రీ సాగి ప్రకటన

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, డిసెంబరు 11: రాజీనామా చేసిన తొమ్మిదిమంది ఆంధ్రమంత్రులలో ఒకరైన శ్రీ సాగిసూర్యనారాయణరాజు విమానంలో నేడిక్కడకు వచ్చారు. విమానాశ్రయంలో ఈయనకు శ్రీ సత్యనారాయణ (ఎం. ఎల్. సి), శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజు (ఎం. ఎల్. ఏ) ప్రభృతులు స్వాగతం చెప్పారు.

ఇక్కడి సర్క్యూట్ హౌస్‌లో మంత్రి శ్రీ సూర్యనారాయణరాజును, ప్రత్యేకఆంధ్ర రాష్ట్రాన్ని కోరుతున్న విద్యార్థులు, వారి నాయకులు, న్యాయవాదులు, కొందరు పుర ప్రముఖులు కలుసుకుని ప్రధాని పంచసూత్ర పథకంవల్ల ఉత్పన్నమైన ప్రస్తుత పరిస్థితి గురించి చర్చించారు.

మన్నెవ్వనాది, శ్రీ పి. వి. నరసింహారావు నాయకత్వాన్ని బలపరుస్తున్న మంత్రులు శ్రీ సాగిసూర్యనారాయణరాజు 'ఆంధ్రపత్రిక' విలేఖరితో మాట్లాడుతూ పంచసూత్ర పథకానికి సంబంధించిన బిల్లు వచ్చినప్పుడు దానిలో కొన్ని మార్పులు అవసరమైనవి మార్పులు ఉండవచ్చునని తాను భావిస్తున్నానని చెప్పారు.

రాజీనామాలు సమర్పించిన మంత్రులు ప్రధానమంత్రిని పదిహేను నిముషాల పాటు కలుసుకున్నప్పుడు తమకు ఈ అభిప్రాయం కలిగిందని ఆయన అన్నారు.

రాజీనామాలు చేసిన మంత్రులు సమైక్యవాదులని, వారు సర్దుబాట్లనుట్టు ఎంతోఆసక్తి చూపుతున్నారని మంత్రి వెల్లడించారు.

శ్రీ రాజు తమ రిజిగ్నేషన్‌కర్గంలో పర్యటించడానికి నేడిక్కడ నుంచి బయలుదేరి వెళ్లారు.

ఆంధ్ర ఉద్యోగులపై సాంఘిక బహిష్కరణ

ఏలూరు, డిసెంబరు 11: పోడంపాడు ప్రాథమిక పాఠశాల క్రింద జగర్యాల వద్ద నున్న దరూరు క్యాంపులు ఆత్మరక్షణార్థం శలవుపెట్టివచ్చిన ఒక అసిస్టెంట్ ఇంజనీరు ఈ విధంగాచెప్పారు:

ఈ ముల్కీ ఆందోళన సెప్టెంబరు నుండి సాగుచున్న ఈ నెల (డిసెంబరు) 4 వ తేదీ వరకూ మా క్యాంపు వద్ద పరిస్థితులు శాంతంగానే ఉన్నాయి. అప్పటి నుండీ, ఆంధ్ర వ్యతిరేకోద్యమం హెచ్చింది. స్థానికప్రజలూ ఉద్యోగులూ, ఆంధ్ర ఉద్యోగుల పట్ల తీవ్ర సాంఘిక బహిష్కరణ ప్రారంభించారు. బజారులో ఆంధ్ర ఉద్యోగులకు జీవితావసర వస్తువులను అమ్మరాదనీ, చాకలి బట్టలు ఉతకరాదనీ, మంగలి క్షౌరం చేయరాదనీ పాలు అమ్మరాదనీ కట్టడిచేశారు. తరువాత విద్యార్థులూ ఇతరులూ జట్టు జట్లుగా వచ్చి ఇండ్లముందు ఆంధ్రా దవుస్ దవుస్ అని కేకలు వేయడం, సాటితెలంగాణా ఉద్యోగులు ఆంధ్ర ఉద్యోగులు శలవుపెట్టి వెళ్లిపోవడం మందిది అని వారికి సంకోయిస్తడం జరిగింది. దీనిపై స్థానికంగా ఉన్న ఆంధ్ర అసిస్టెంటు ఇంజనీర్లందరూ, తమర్ని ఇక్కడ ఉండటం అసాధ్యమనీ, ఆంధ్ర ప్రాంతానికి బదిలీ చేయవలసిందనీ చీఫ్ ఇంజనీర్‌ను దరకాస్తుపెట్టి ఉన్న పెలవుపెట్టి స్వస్థలాలకు తిరిగి వెళ్లారు. ఈ సాంఘిక బహిష్కరణ అనులు జరగడంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మధ్య కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పట్ల వివక్షణ లేకుండా అమలు చేయడంవల్ల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఈవిధంగా సెలవుపెట్టి వెళ్లిపోవలసిన పరిస్థితి ఏర్పడింది.

(స్వ. వి

హైదరాబాద్‌లో ఆంధ్ర ఉద్యోగుల సమ్మె పరిస్థితి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 11: ఆంధ్ర ఉద్యోగుల పది రోజుల సమ్మె నేడు అయిదవ రోజున తీవ్రమైన మలుపు తిరిగింది.

జంటనగరాలలోని కార్యాలయాలలో ఉద్యోగులలో కూడా కొందరు సమ్మెలో చేరారు.

జంటనగరాలలోని ఆసుపత్రులలో పని చేస్తున్న ఆంధ్రప్రాంతపు సివిల్ అసిస్టెంట్ సర్జన్లు నేటిఉదయం 10—30 గంటల నుంచి సమ్మె ప్రారంభించారు.

ప్రధాని పంచసూత్ర పథకంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్లను కూడా చేర్చినందుకు నిరసనగా ఈ సమ్మె ప్రారంభమైంది. అయితే ఇక్కడి ఆసుపత్రులలో పనికి ఇబ్బంది కలుగలేదని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

మ్యాడిల్లీ, డిశంబరు 11: పట్టణాలపై పరిమితి బిల్లును పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో ప్రతిపాదించే విషయమై స్పష్టంగా చెప్పడానికి పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజబహదూర్ నేడు లోక్‌సభలో నిరాకరించారు.

పుస్తకం

"నీతికథావళి" అజ్ఞానం అంతరించి విజ్ఞానం వికసిస్తున్నా ..... ఆధ్యాత్మిక జ్ఞానం అడుగంటుతున్నా..... ఆధునిక యుగంలో అమృత బోధం నందించే అతి నూతన కథావళి.

ఉచిత ప్రతులకు: పి. బి. నెం. 1588, సికింద్రాబాదు—500003.

ఆంధ్రా యూనివర్శిటీ

ఈ యూనివర్శిటీ కళాశాలలోనూ, గుంటూరుపోస్టుగ్రాడ్యుయేట్ సెంటరులోనుచదివి ఉత్తీర్ణులై ఉన్నట్టి అభ్యర్థులకు డిగ్రీలను పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమాలను ప్రధానం చేయడానికి వలజై ఆరవస్నాతకోత్సవమువాల్తేరు ఆంధ్ర యునివర్శిటీ ఆవరణలో శనివారం 6 జనవరి 1973 సా. 4 గంటలకు నిర్వహించబడును.

డిగ్రీలను, పైటిల్స్‌ను ఆనుబంధ కళాశాలలో చదివి ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఆయా కళాశాలలోనే నిర్వహించబడు ప్రత్యేక కార్యక్రమములో వారు తీసుకొనవచ్చును. ఇవి నిర్వహించబడు తేదీలు తరువాత ప్రకటించబడును. ప్రయివేటు స్టడీ ద్వారా పరీక్షలు ఉత్తీర్ణులైన అభ్యర్థులు వాల్తేరులో జరుగు స్నాతకోత్సవంలోగాని, లేక వారు ఎన్నుకున్న కళాశాలలో జరుగు ప్రత్యేకోత్సవంలోగాని తమ డిగ్రీలు వగైరా తీసుకొనవచ్చును.

అభ్యర్థులు రిజిస్ట్రార్ వారికి నిర్ణీత ఫారములలో దరఖాస్తు చేయవలెను. దరఖాస్తులు రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్శిటీ వారికి 15 డిశంబరు 1972 తేదీలోపు అందవలెను. ప్రతి దరఖాస్తులోను నిర్ణీత రుసుములు రు. 5 లకు చెలానా జతపర్చవలెను. డిగ్రీలకు డిప్లొమాలను పరోక్షముగా తీసుకొనువారు అదనముగా రు2—50లకు మరియొక్క చెలానాను పోస్టేజి నిమిత్తము జతపర్చవలెను.

దరఖాస్తు ఫారం కొరకు పోస్ట్ ద్వారా వచ్చు అభ్యర్థనలలో (1) స్వంత చిరునామా, వ్రాసిన స్టాంపులు అంటించిన కవరును జతపరచవలెను. (2) డిగ్రీలను వారు స్వయంగా తీసుకొనునది లేక పరోక్షముగా తీసుకొనునది స్పష్టంగా పేర్కొనవలెను.

(కై ఆర్డర్)

ఎం. గోపాలకృష్ణారెడ్డి,
రిజిస్ట్రార్.
యూనివర్శిటీఆఫీసు,
వాల్తేరు, తేది 7—12—72.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పూళ్లలో ఆంధ్రపత్రిక దిన పత్రిక, సచిత్ర వారపత్రిక మరియు వారతలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజెంట్లు కావలెను.

ఊరు		జిల్లా
కొల్లూరు	—	గుంటూరు
క్రోసూరు	—	,,
కర్లపాలెం	—	,,
పొన్నేకల్లు	—	,,

మేనేజరు, ఆంధ్రపత్రిక.

కావలయును

స్టెనోగ్రఫిస్టు కావలెను

దివి సహకార భూమితనఖా బ్యాంకులో ఒక స్టెనోగ్రఫిస్ట్ ఉద్యోగము ఖాళీ ఉన్నది. స్టెనో టైపిస్ట్ హైయ్యర్ గ్రేడు ఉత్తీర్ణులై ఉండవలెను. షార్టుహేండ్ అనుభవము ఉన్నవారికి ప్రత్యేకత చూపబడును. ఎంప్లాయిమెంటు ఆఫీసులో పేరు నమోదు చేసిన వారు దరఖాస్తులను ది. 20—12—72 తేదీ లోపల ఈ కింది అడ్రసుకు పంపవలెను. అభ్యర్థులవయస్సు 31—12—72 నాటికి 26 సంవత్సరాలు మించి ఉండరాదు.

ప్రెసిడెంటు,
ది సహకార భూమితనఖా బ్యాంకు లిమిటెడ్,
అవనిగడ్డ పోస్ట్, కృష్ణాజిల్లా.

బొండాడ గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

R.c. 186/72 Dt. 1—12—72

భీమవరం తాలూకా బొండాడ మెయిన్ రోడ్డు మరమ్మత్తులు చేయుటకు 15—12—72 తేదీ సాయంకాలం3గంటల లోగా సీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి. ఎస్టిమేటు రు. 5000. ఎర్నెస్టు మనీ ధరావతు రు. 250లు ముందుగా పంచాయతీ ఆఫీసులో చెల్లించి రశీదు టెండరుకు జతపరచవలెను. లేనియెడల టెండరు పరిశీలించబడదు. వివరములు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

ఎస్ వెంకట్రామయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
బొండాడ గ్రామపంచాయితీ, వ.గో.జిల్లా.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. EE/14/72 of 2—12—72

కి.మీ. 488/14—15 వద్ద నెం.102 వంతెనకు ఉద్దేశించిన భద్రతా చర్యలకు మరియు ఆప్రోచ్‌లలో మట్టిపనులకు సీలువేసిన టెండర్లను 17—1—1973 సా.3గంటల వరకు కోరుతున్నారు.

సుమారు ఖరీదు : 40,000. టెండరు ఫారములను డివిజనల్ ఇంజినీర్ డబ్లింగ్ / దక్షిణమధ్యరైల్వే, ఏలూరువారి నుండి స్వయంగా 16—1—1973 వరకును పోస్టుద్వారా 9—1—73వరకునుపొందవచ్చును. యిందు నిమిత్తము టెండరు ఫారములు ఖరీదున్నయెడల పొందుటకు రు. 10లను, పోస్టుద్వారా పొందుటకు రు.12 లను చీఫ్ క్యాషియర్, దక్షిణమధ్య రైల్వే, సికింద్రాబాద్ డివిజనల్ పేమాస్టర్, దక్షిణ మధ్యరైల్వే, విజయవాడ/సికింద్రాబాద్ సోలాపూర్/పాల్కి వార్లకు లేక దక్షిణ మధ్యరైల్వేకు చెందిన ఏ స్టేషనుమాస్టరుకైననుచెల్లించి రసీదు ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసులో దాఖలు పర్చవలెను. ఈ డబ్బు తిరిగి యివ్వబడదు.

డివిజనల్ ఇంజినీర్ (డబ్లింగ్)
ద. మ. రైల్వే, ఏలూరు.

Pub. 375/72—73

కాకినాడ మునిసిపాలిటి

G. 3/8834/72 Dt. 6—12—72 టెండరు నోటీసు

కాకినాడ మునిసిపల్ కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు వారిచే ఈ దిగువ పేర్కొన్న పనులకు 30—12—72 సాయంత్రం 3 గంటల వరకు సీలు వేసిన టెండర్లు స్వీకరించబడి, అదే రోజు సా. 3—30 గంటలకు తెరువబడును. ఆయా అయిటమ్‌ల కెదురుగా తెలిపిన ఖరీదును 30—12—72 మధ్యాహ్నం 12 గంటలలోపు కాకినాడ మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి, మునిసిపల్ ఇంజినీర్ వారి నుండి టెండరు షెడ్యూళ్లు నిబంధనలను పొందవచ్చును. ప్రతి అయిటమునకెదురుగా తెలిపిన ధరావతును 30.12.72 మ. 2 గంటలలోగా లాంఛనముగా లేక మని ఆర్డరు ద్వారా చెల్లించవలెను. డి. డి. లు ఆమోదించబడును. కాని చెక్కులు స్వీకరించబడవు. ఏ కారణము తెలుపకయే, ఏ టెండరున్నైనను లేక అన్నింటిని అంగీకరించుటకు లేక నిరాకరించుటకు కౌన్సిల్‌కు సంపూర్ణ అధికారము కలదు. ధరావతు చెల్లించినట్లు చెలానాను లేక మరియొక రసీదు జతపరచనట్టి టెండర్లు నిరాకరించబడును.

వ.నెం.	పని పేరు లేక సప్లయి	ధరావతు	షెడ్యూలు ఖరీదు
		రూ. పై.	రూ. పై.
1.	శ్రీరామనగర్‌లో 4" వ్యాసం గల ఏ.సి. ప్రెషర్ పైప్ లైన్ వేయుటకు సి. ఐ. స్పెషల్స్ సరఫరా చేయుట.	42—00	5—15
2.	హాట్‌వాటర్‌వర్క్స్ నందు 22" వ్యాసం గల గ్రావిటి మెయిన్‌నుండి 12" వ్యాసం గల సి. ఐ. బ్రాంచీలు అదనంగా ఏర్పాటుకు కావలసిన సి. ఐ. స్పెషల్స్, పిగ్‌టెల్, హాండ్‌యార్స్ సరఫరా చేయుట.	130—00	5—15
3.	పిష్ ప్రొడక్ట్స్‌కు 6" వ్యాసం గల ఎ. సి. మెయిన్ వేయుటకు సి. ఐ. స్పెషల్స్ సరఫరా చేయుట.	28—00	5—15
4.	స్టేట్ పోర్ట్ ఆఫీసు ఆవరణలో 4" వ్యాసం గల ఎ. సి. పైప్ లైన్ ఏర్పాటుకు సి. ఐ. స్పెషల్స్ సరఫరా చేయుట.	53—00	5—15
5.	వాటర్ వర్క్స్ ఆవరణలోని హైలెవల్ రిజర్వాయర్‌కు 18" స్లూయిస్ వాల్వు ఏర్పాటుకు సి. ఐ. స్పెషల్స్, పిగ్‌టెల్ సరఫరా.	90—00	5—15
6.	ఎంప్రెసుపేటా ఇరిగేషన్ రాక సమీపాన సోల్ట్ క్రీక్ వద్ద 24" వ్యాసం గల వాటర్‌గ్రామిటి మెయిన్‌కు మరమత్తులు.	300—00	5—15

(సం) డి శ్రీనివాసరావు
కమీషనరు & స్పెషల్ ఆఫీసరు.

వైద్య సిబ్బంది సమ్మె ఫలితంగా ఖాళీగాయున్న విజయవాడ గవర్నమెంటు హాస్పిటలు. వైద్యసదుపాయం లేనందువల్ల కొందరు రోగులను ఇండ్లకు పంపించివేశారు.

ఆంధ్ర ప్రాంతమంతటా సివిల్ సర్జన్ల సమ్మె

విజయవాడ, డిసెంబరు 11 : ఆంధ్ర ప్రాంతంలోని 5 మెడికల్ కాలేజీలోని సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, సివిల్ సర్జన్లు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు, హౌస్ సర్జన్లు, నేటినుంచి నూరు శాతం సమ్మెలో పాల్గొన్నారు. ఇదే పరిస్థితి జిల్లాల ఆసుపత్రులు, తాలూకాఆసుపత్రులు ప్రైమరీ హెల్త్ సెంటర్‌లలోను కొనసాగుతోంది.

ఎమర్జన్సీ ఆపరేషన్లకు మాత్రం డాక్టర్లు వాలంటరీగా హాజరవుతున్నారు.

ఆసుపత్రులన్నింటిలోను లోగడగల మామూలు రోగులందరినీ డిశ్చార్జి చేసి, ప్రమాదకరమైన కేసులు మాత్రం హాజరగుతున్నారని కార్యాచరణ సంఘం కన్వీనర్ డాక్టరు సుబ్బారావు తెలుపుతున్నారు.

"మెడికోలీగల్" కేసులు, శవపంచాయతీలకు కూడా డాక్టర్‌లు ఎంత మాత్రం హాజరు కారాదని, ఆంధ్ర మెడికల్ సర్వీసుల కేంద్ర కార్యాచరణ సంఘం తీర్మానించింది.

అయితే స్వచ్ఛంద ప్రాతిపదికపై ప్రాణాంతకమైన యితర కేసులకు మాత్రం వైద్యధర్మాన్ని తారు పాటించవచ్చును అని నేడు కార్యాచరణ మండలి పేర్కొన్నది.

వైద్యాధికారి వైద్యులు తాముపట్టభద్రులైనప్పుడు చేసిన పవిత్ర ప్రమాణాలను ఉల్లంఘిస్తున్నారంటూ చేసిన ఆరోపణలను పత్రికాప్రకటనఖండిస్తూ ప్రమాణంలో ముల్కీ విషయం ఎక్కడా లేదన్న విషయం గుర్తించాలని వ్యాఖ్యానించారు. వైద్యులకు తమ పవిత్రధర్మం ప్రపంచంలో ఎక్కడైనా మత, కుల, ప్రాంతీయ వివక్షణ అంక్షలేకుండా నిర్వహించే అధికారం ఉంది, దానికి వచ్చే నష్టాన్ని చూస్తూ పూరుకోరు అనివారు హెచ్చరించారు.

డైరెక్టర్ ప్రకటన

ఆంధ్ర మెడికల్ హెల్త్ సర్వీసుల డైరెక్టర్ డా. డి. రాఘవేంద్రరావు నేటికి పత్రికా ప్రకటనలో ఆంధ్ర ప్రాంతంలో ప్రభుత్వ వైద్యులు తలపెట్టిన సమ్మె వారు తీసుకున్న పవిత్ర ప్రమాణాన్ని ఉల్లంఘించటంగా పేర్కొని సివిల్ అసిస్టెంట్ సర్జన్‌లు తమ పవిత్ర ధర్మానికి కట్టుబడి ఉద్యోగాలకు వస్తారని ఆశించారు.

కాకినాడలో

("స్వకీయ విలేఖరి")

కాకినాడ, డిశంబరు 11 : ప్రధాని పంచసూత్ర పథకానికి నిరసనగా, 18 మంది సివిల్ సర్జన్లు, 72 మంది సివిల్ అసిస్టెంటు సర్జన్లు, రంగరాయ మెడికల్ కాలేజీ డాక్టర్లు, అసిస్టెంటు సూపర్వైజింగు డెంటులు, రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసరు, హౌస్ సర్జన్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు, లెక్చరర్లు (గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి) నేడు సమ్మె చేశారు.

అవుట్—పేషెంటుల డిపార్టుమెంటును నేడు మూసివేశారు. ఆస్పిటల్ సూపర్వైజింగు డెంటు డాక్టర్ సి. వి. రమణి, అత్యవసర కేసులు వగైరాలు చూడడానికి కొంతమంది సిబ్బందిని సమకూర్చడం జరిగిందన్నారు.

డాక్టర్ల సల్ల బ్యాడ్జీలు ధరించి ఆసుపత్రి ప్రాంతం ముందు భాగంలో తిరుగుతున్నారు. కొందరు నాల్గవ తరగతి సిబ్బంది నర్సులు, ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు పెట్రిషియనులు, కొందరు ఎస్. జి. ఒ.లు హాజరైనారు.

కర్నూలులో

కర్నూలు, డిసెంబరు 11 : ముల్కీ నిబంధనలో తమను కూడా చేర్చుటంటకు నిరసనగా కర్నూలు జనరల్ ఆసుపత్రికి చెందిన సివిల్ అసిస్టెంట్ సర్జన్లు గత రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు, ఆసుపత్రిలో అత్యవసర కేసులకు మాత్రమే చికిత్స జరుగుతున్నది. హౌస్ సర్జన్లు, పోస్టుగ్రాడ్యుయేట్‌లు, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, నాల్గవ తరగతి ఉద్యోగులు కూడా సమ్మె చేస్తున్నారు. నర్సులు నేటి అర్ధరాత్రినుంచి సమ్మె ప్రారంభిస్తారు.

ఆంధ్ర వైద్య అధికారుల కేంద్ర అడ్‌హాక్ సంఘం సభ్యుడు డాక్టర్ హుస్సేన్ రెడ్డి ఒక ప్రకటనచేస్తూ ముల్కీ నిబంధనలో వైద్య సిబ్బందిని కూడా చేర్చినందుకు నిరసనగా తాము నేటినుంచి నిరవధికంగా సమ్మె చేస్తున్నామని తెలిపారు.

ఆసుపత్రిలో అవుట్ పేషెంట్ల వార్డులు పనిచేయనందున ఆసుపత్రికి ఎదురుగా గుడారాలువేసి ఈ వార్డులను నిర్వహించడానికి జిల్లా కలెక్టరు తమకు అనుమతి ఇవ్వలేదని అన్నారు. (స్వ. వి.)

డాక్టర్ల సమ్మె

గుంటూరు, డిశంబరు 11 : నేడు ప్రభుత్వ ఆసుపత్రిలో పని దాదాపు నిలిచినదని చెప్పవచ్చును. సివిల్ సర్జనులు ఎక్కువమంది పనిలోకి రాలేదు. అసిస్టెంట్ సర్జనులు పూర్తిగా నిరవధిక సమ్మెలో ఉన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్లులో హౌస్ సర్జనులు కూడా నిరవధిక సమ్మె చేస్తున్నారు. హాస్పిటలులో అధికారులు 935 పడకలకు గాను 140 పడకలు రోగులున్నారని, విషమ కేసులు' అత్యవసర కేసులు, క్యాజుయరిటీ శాఖ మాత్రమే ఉన్న డాక్టర్లతో పనిచేయుచున్న పని చెప్పారు.

అయితే ది తరగతి వార్డులో 203 గాను నల్లురు, సి తరగతిలో 503 గాను 38 రోగులున్నారు. మెడికల్ వార్డులో 30 మంది సర్జికల్ వార్డులో 30 మంది ఉన్నారు. మిగిలిన వార్డులన్నియు ఖాళీగా ఉన్నాయి. దాదాపు 30 వార్డులతో కూడిన 935 పడకలలో 2 వార్డులలో మాత్రం 70 మంది రోగులు మాత్రమే ఉన్నట్లు కనపడుతున్నది. పోటు పేషంటు శాఖ పనిచేయుటలేదు. ఎప్పుడు కిటకిట లాడే హాస్పిటలు నేడు జనమేలేదు.

ఆంధ్రలో జూనియర్ ఇంజనీర్ల సమ్మె

విజయవాడ, డిసెంబరు 11 : ఆంధ్ర ప్రాంతంలోని పబ్లిక్‌వర్క్స్‌శాఖ (ఇరిగేషన్, రోడ్లు, భవనాలు), ప్రజారోగ్యశాఖ, పంచాయతీ, రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులకు చెందిన జూనియర్ ఇంజనీర్లు నేటినుంచి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

జూనియర్ ఇంజనీర్లందరూ విద్యుచ్ఛక్తి బోర్డు రాష్ట్రాలయం ఎదుట సమావేశమై ఆ తర్వాత ఊరేగింపుగా వెళ్లి సబ్‌కలెక్టరుకు ముల్కీ రద్దు కోరుతూనూ, పంచసూత్ర పథకం పట్ల అసంతృప్తి తెలుపుతూను ఒక మెమొరాండం సమర్పించారు.

ఆ తర్వాత వారు పట్టణ వీధులలో ప్రదర్శనలు జరిపారు. జూనియర్ ఇంజనీర్ సమ్మె విజయవంతమైనదని విజయవాడలోని కార్యాచరణ సంఘం కన్వీనరు శ్రీ పి. నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

జమ్మూ-కాశ్మీర్ అధీనరేఖ గుర్తింపు:పటాలపై సంతకాలు

సుచేత్‌ఘర్, డిశంబరు 11 : జమ్మూ—కాశ్మీరు అధీన రేఖ గుర్తింపునకు సంబంధించిన పటాలపై నేటి ఉదయం 11 గంటల తరువాత కొద్ది సేపటికి భారత సంతకాలు జరిగాయి.

భారత్ తరఫున లెఫ్టినెంట్ జనరల్ పి. ఎస్. ఎం. భగత్, పాకిస్థాన్ తరఫున లెఫ్టినెంట్ జనరల్ హమీద్‌ఖాన్ ఈ పటాలపై సంతకాలు చేశారు.

సంతకాలయిన తరువాత రెండు పక్షాల ఫిరంగి దళాలు పరస్పరం కాల్పులు జరిపాయి. ఈ కాల్పులు ఎప్పుడు ఆగిపోయినదీ తెలియలేదు. ఇప్పటికీ ఫిరంగి దళాలు కాల్పులు జరుపుతున్నాయి.

'మంచివాళ్లకు మంచివాడు'లో కృష్ణ, విజయశ్రీ.

చలనచిత్ర వార్తలు

'మిత్రులకథ'

గౌరీశేష, కంటైప్పు "బాలమిత్రుల కథ" మద్రాసు సెన్సారు ఆమోదాన్ని పొందలేక పోగా, యస్. బాపనరాయణ ఆ చిత్రాన్ని బాంబే సెన్సారు వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రబోధాత్మక చిత్రాలను ప్రయోగరూపకంగా చూపించాలనే సదుద్దేశంతో చిత్రాలను నిర్మిస్తున్న నిర్మాతలకు సెన్సారు అవరోధం పెట్టనమస్యగా తయారవుతున్నది.

నీరికి, నిజాయితీకి కట్టుబడి, జీవితంలో ఎప్పుడు అబద్ధం చెప్పనని కంకణం కట్టుకొన్న ఇద్దరూ బాల్యమిత్రులు, ఎటువంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటారో, పరిశ్రమలోపున్న రాజకీయాలు, పదవీ కాంక్షలు, పరస్పరభోగం కుచ్చితాలు, పగలాలో పుట్టు నాగరిక జీలుగులు, దొంగబతుకులు బ్రతికే పెద్ద మనుష్యులు ముసుగు తొలగకపోవడం వలన ఏర్పడుతుంటే చివరకు ఎలా విజయాన్ని సాధిస్తారో అన్న విషయాలను పదిపరంగా చాటి చెప్పే చక్కటి చిత్రమే "బాలమిత్రుల కథ."

విచిత్ర పరిస్థితుల్లో — ఆ యిద్దరు బాలురు అడవులపాలై అక్కడ విషవంసేరులో దవుర్జన్యానికి తమ లక్ష్యంగా చేసుకొన్న వర్గానికి ఎదురీది, ఆ గ్రామ పెద్దలకు వారి విరుద్ధం నుండి విముక్తి కల్గిస్తారు.

శాంతి నిపేక్షతలో ప్రేమ జీవనమే మన దేశానికి ఏనాటికైనా శ్రీరామరక్ష అన్న నిర్ణయసత్యాన్ని ప్రబోధించే ఈ చిత్రానికి ఆకర్షిల్లు మాటలను, సత్యం సంగీతాన్ని, వరప్రసాదరావు దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు ఎస్. ఎస్. మూర్తి నిర్మాత.

తెలుగులో 'పునర్జన్మం'

నిమాత్మ కథా సంవిధానంలో నిర్మింపబడి, మళయాళంలో విజయడంకా మ్రోగించిన "పునర్జన్మం" చిత్రాన్ని శ్రీ కాళేశ్వర ఎంటర్‌ప్రైజెస్‌వారు తెలుగులో ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మిస్తారట. ప్రతిభగల దర్శకుడు బాపు దగ్గర అసోసియేట్‌గా పనిచేసి అపార అనుభవాన్ని ఆర్జించిన బోసు ఈ చిత్రానికి దర్శకుడు.

సైకలాజికల్ కాంప్లిక్టుపు ఆధారం చేసుకొని, నాయికీనాయకుల మధ్య ఐరోమానిక సంఘర్షణ ఎంత విచిత్రమైనదో అన్న విషయాన్ని చిత్రింపు చక్కటి సామీక చిత్రమే ఇది.

ముఖ్య తారాగణంతో అతి త్వరలో పెట్టబోతకు వెళ్ళనున్న ఈ చిత్రానికి కథను ఎ. వి. కోటారు, మాటలను ముళ్ళపూడి, సంగీతాన్ని పుహలేంది, కళను కళాధర్, కూర్పును నందీ నిర్వహిస్తారు.

బస్తీపిల్ల—బలేదొంగ

కట్ట— కార్యాన్యం తలెత్తితే మనుష్యులు ఎంత విచిత్రంగా తయారవుతారో మాపే చిత్రం "బస్తీపిల్ల— బలేదొంగ" అతి త్వరలో రాబోతున్నది. కృష్ణ మూవీస్ ఎంటర్‌ప్రైజెస్ వారు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆమంచర్ల శేషగిరిరావు దర్శకత్వాన్ని, బి. ఎల్. ఎన్. ఆచార్య మాటలను వ్రాసి బాధ్యతను, శ్రీ శ్రీ పాటలను రచించే బాధ్యతను నిర్వహించారు.

జయంతి, పండరీబాయి రెండు విచిత్రమైన పాత్రలను పోషించిన ఈ చిత్రం ఆంధ్రాలో అశోక్‌కుమార్ పిలింస్, వైజాగులో సముద్ర మూవీస్ ద్వారా విడుదలౌతుంది. లక్ష్మీ ప్రసన్న సమర్పించే ఈ చిత్రానికి బి. కృష్ణమాచార్యులు నిర్మాత. రాజకుమార్, ఉదయకుమార్ ముఖ్య పాత్రధారులు.

— శ్రీనివాస్

చలనచిత్ర పితామహులకు అంకితం ఇవ్వబడుతున్న సంచలన చిత్రం

చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికై నిష్కల్మషంగా సేవచేసి ఉత్తమ చిత్ర నిర్మాణమే తమ ధ్యేయంగా, ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రబోధాత్మక చిత్రాలే తమ ఆశయంగా, కంకణం కట్టుకొని మొట్టమొదటి సారిగా తెలుగు సినిమాపరిశ్రమకు నాందిపలికిన ఘనులు, స్వార్థబుద్ధిలేని నిస్వార్థబుద్ధులు, సంకల్పసిద్ధులు, అమరులైన చలనచిత్ర పితామహులు శ్రీయుతులు గూడవల్లి రామబ్రహ్మం, హెచ్. యం. రెడ్డి, మంటపం బలరామయ్య, సి. పుల్లయ్య, ఎస్. ఎస్. వాసన్, కె. ఎ. రెడ్డి గార్లకు పుష్పమిశ్రా వారి స్మృతి చిహ్నంగా లాంగ్ ఆర్టు ఫిల్మ్స్ వారు నిర్మించనున్న ప్రయోగాత్మక, ప్రజా సమస్య సంబంధ చిత్రాన్ని అంకితం ఇవ్వనున్నట్లు నిర్మాత గూడపల్లి వెంకయ్య చెప్పారు.

మానాపురం దర్శకత్వం, సినిలా రచయిత్రి శ్రీపాద అప్పన్నగా రచన సాగిస్తున్న, ఈ చిత్రంలో మానవులందరూ ఒక్కటే, నలుగురి కులాలు, మతాలు, ఎక్కువ తక్కువలు లేవు. పుష్పవారు, ఇనిపారూ ఒక్కటే అన్న మానవత్వ సిద్ధాంతాలతో నిర్మించబడుతున్నది.

ఆరుద్ర వ్రాసిన హరికథ

చిత్రకల్పన వారి రెండవ చిత్రం పాటల రికార్డింగు సదరబుల్ 27వ విజయా గార్డెన్ థియేటర్లో ప్రారంభమైనది. ఈ చిత్రానికి కె. వి. మహదేవన్ సంగీత సారథి.

కవి ఆరుద్ర వ్రాసిన ఎనిమిది సమిష్టి పరికథను యువగాయకుడు రామకృష్ణ పాడారు. ఈ పాట హీరో నాగేశ్వరరావుపై చిత్రీకరింపబడుతుంది. మరొక పాటలు చిత్రంలోని అన్ని పాటలు (నాగేశ్వరరావుకు) రామకృష్ణ పాడుతున్నారు. చిత్రములో తొమ్మిది పాటలుంటాయని, అన్ని పాటలను డిశంబరు మొదటి వారంలోగా శబ్దగ్రహణం చేయించనున్నారని, కథా రచయిత ముళ్ళపూడి ద్వారా తెలుసుకున్నాను.

చిత్రకల్పన వారి "ప్రొడక్షన్ నెం. 2" ఈస్ట్‌మన్ కలర్‌లో తయారవుతుంది. బాపూ దర్శకత్వం నిర్వహించే యీ చిత్రంలో అక్కినేని సరసన 'ఆత' అనే కొత్త అమ్మాయి కథానాయికగా పరిచయం అవుతుంది. షూటింగు జనవరిలో ప్రారంభం. గోదావరి నదిపై, పయనించే పడవలపై యీ చిత్ర కథ సాగుతుంది. లక్ష్మీ ఫిలింస్ విడుదల.

రాజేష్‌కన్న నిర్ణయం

1974 లో సినిమా ఫీల్డు నుండి నిష్క్రమిస్తాను అన్న రాజేష్‌కన్నాను యిటీవల టొరంటాయి పాత్రికేయులు కొందరు కలసి పరామర్శించారట. "నా నిర్ణయం మారదు. నేను చాలా మందికి తీసుకున్న అడ్వాన్సు డబ్బును యిచ్చేశాను." అన్నారట. ఆయన చెప్పినది నిజమే అయితే, నిజంగా పెద్ద త్యాగమే చేస్తున్నాడు రాజేష్ అని చెప్పక తప్పదు.

డిశంబరు 22 న 'కొడుకు—కోడలు'

చిత్రం విడుదల చెయ్యవలసినట్టు నిర్మాత ఎ. వెంకటేశ్వర్లు చెప్పారు. సర్వశ్రీ 'పిక్చర్స్' ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మించిన 'కొడుకు—కోడలు' చిత్రంలో నాగేశ్వరరావు, వాణిశ్రీ, జగ్గయ్య, పద్మా రంగారావు, గుమ్మడి, రాజబాబు, సత్యనారాయణ, శాంతకుమారి, లక్ష్మి, నిర్మల, రమాప్రభ ముఖ్యపాత్రలను పోషించారు. ఈ చిత్రానికి ఆచార్య ఆత్రేయ రచన, కె. ఎస్. ప్రసాద్ చాయను, మల్లాది సంగీతాన్ని, కృష్ణారావు కళను నిర్వహించారు. పి. పుల్లయ్య దర్శకత్వం నెరపిన యీ చిత్రం డిశంబరు 22న శ్రీప్రియా ద్వారా విడుదలవుతుంది. —శ్రీనివాస్

FOOD CORPORATION OF INDIA

రీజినల్ ఆఫీస్ : 10 2 2 ఏసి గార్డ్స్.
No. E 5(44)/72 Contract Dt, 6—12—72.

టెండరు నోటీసు

భీమవరంవద్దగల మరియు ఆ పరిసరములలోగల ఫుడ్‌కార్పొరేషన్‌ఆఫ్ ఇండియాకుచెందిన ఆహార ధాన్యముల స్టోరేజి గిడ్డంగులందు 5 జనవరి 1973 నుండి లేక నిర్ణయించబడు మరియొక తేదీ నుండి రెండు సంవత్సరముల కాలము ఆహార ధాన్యములు లోడింగ్, అన్‌లోడింగ్, మరియు రవాణా పనులకు కంట్రాక్టర్లగానియమించేందుకు ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తరపున సీలువేసిన టెండర్లను సీనియర్ రీజినల్ మేనేజర్, ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్‌వారు కోరుతున్నారు.

నిర్ణీత టెండరుఫారములను రు 15 (పదిహేనురూపాయలుమాత్రం) వంతున చెల్లించి పొందవలెను. (ఈడబ్బుతిరిగియివ్వబడు)సదరునిర్ణీతఫారములలో టెండర్లసీనియర్‌రీజినల్‌మేనేజరు,ఫుడ్‌కార్పొరేషన్‌ఆఫ్‌ఇండియా, హైదరాబాద్‌వారికి 29డిశెంబరు 1972మ.3గం.లోపు అందునట్లు పంపవలెను. టెండర్లు 29—12—1972 తేది సా.4గం.కు రీజినల్‌ఆఫీసు, హైదరాబాద్‌వద్ద తెరువబడును. (ఇవి మరి యొకరికి చెల్లవు) పైన తెలిపిన కంట్రాక్టునకు రు 3000 (మూడువేలు రూపాయలు మాత్రం) వంతున ధరావతును డిమాండు డ్రాఫ్టు రూపములో టెండరుకు జతపర్చివంపవలెను. సదరు డిమాండుడ్రాఫ్టులు ఏదేనియొక షెడ్యూలు బ్యాంకుమీద సీనియర్ రీజినల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారిపేర్న డ్రా చేయవలెను. ధరావతు చెల్లించనటువంటి టెండర్లు మరియు సరతులతో కూడిన టెండర్లు నిరాకరించబడును. విజయము పొందిన టెండరర్కు రు. 15000 (పదిహేనువేల రూపాయలు మాత్రం) వంతున సెక్యూరిటీ డిపాజిటు క్రింద టెండరు ఆంగీకరించిన ఒకవారం లోజులలోపుగా చెల్లింపవలెను. సెక్యూరిటీ డిపాజిటులో 50 శాతం మొత్తమును ఒకే మొత్తముగా చెల్లించుటకు మిగతా 50 శాతం మొత్తమును కాంట్రాక్టుకు సంబంధించిన ప్రతి అనుమతించిన బిల్లునుండి 5 శాతం వంతున మినహాయించుకొనుటకు వీలు కల్పించబడినది.

ఆసక్తిగల టెండరర్లను ఆయా డిపోలను ముందుగా సందర్శించి అప్పటి లోడింగ్, అన్‌లోడింగ్ వగైరా కార్యకలాపములను పరిశీలించుకొనవలసిందిగా కోరడమైనది. టెండరు ఫారములు 14 డిశెంబరు 1972 నుండి 28 డిశెంబరు 1972 తేదివరకు అన్ని పనిరోజులలోనూ ఉ.10గం. నుండి సా.5గం. వరకు సీనియర్ రీజినల్ మేనేజరు, ఫుడ్‌కార్పొరేషన్‌ఆఫ్ ఇండియా, హైదరాబాద్‌వారి వద్ద మరియు డిస్ట్రిక్ట్ మేనేజరు ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్‌ఇండియా, తాడేపల్లిగూడెంవద్ద ఆమోదముకొరకు అభినందగలవు.

టెండరు ఫారములకొరకు 28 డిశెంబరు 1972 తేదికి తర్వాతవచ్చు దరఖాస్తులను పరిశీలించరు. టెండరుఫారములను తనిఖీ ముందుగా కొనుగోలుచేసి, కాంట్రాక్టుకు సంబంధించిన షరతులు, నిబంధనలను అవగాహన చేసుకొనవలసిందిగా టెండరర్లను కోరడమైనది.

బ్రిగేడియర్ జి. ఎం. సయీద్,
సీనియర్ రీజినల్ మేనేజర్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (హెచ్) వారి ఆఫీసు, ముషీరాబాద్, హైదరాబాద్—

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమ నిర్వహణకు కేంద్ర కార్యాచరణ సమితి

విజయవాడలో ఆంధ్రమహాసభ నిర్ణయం:ఉద్యమాన్ని ఉధృతం చేయాలని

వివిధ సంస్థల వర్గాల నాయకులచే "శపథం"

విజయవాడ, డిసెంబర్ 11 : ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనకై కృషి చేస్తున్న అన్ని సంస్థలనుంచి ప్రతినిధులను తీసుకుని అన్ని వర్గాలను సమన్వయం చేస్తూ ఒక 'కేంద్ర కార్యాచరణ సుండలి'ని ఏర్పాటు చేసి, ఉద్యమాన్ని ఉధృతం చేయాలని నిన్న ఇక్కడ శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షతన ప్రారంభమై 'ఆంధ్ర మహాసభ' నేలాది ప్రతినిధుల హర్షధ్వానాల మధ్య ఏకగ్రీవంగా తీర్మానించింది.

మహాసభవారు ప్రత్యేకాంధ్ర లక్ష్యంగా ఉద్యమం సాగిస్తున్న విద్యార్థులను యితర అన్ని సంస్థలను ఆ తీర్మానంలో అభినందించారు. కార్యాచరణ మండలి పేర్లు నేడు ప్రకటిస్తారు.

అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం మొదలు సభలో పాల్గొన్న నాయకులు, వక్తలు, ప్రతినిధులు అందరూ "ప్రత్యేకాంధ్రయే నా ధ్యేయం అందుకోసం త్రికరణశుద్ధిగా నేను పోరాడుతాను" అని ప్రమాణాలు స్వీకరించారు.

గత 45 రోజులుగా రాష్ట్ర వ్యాపితంగా సాగుతున్న ఉద్యమాన్ని నడుపుతున్న సంస్థలు, విద్యార్థి సంఘాల నుంచి రాష్ట్రం 12 జిల్లాలకు చెందిన ప్రతినిధులు మూడు నాలుగు వేలమంది జై ఆంధ్ర నినాదాలతో మహాసభ స్థలిని చేరారు.

అక్టోబర్ 23 నుంచి విద్యార్థి ఎస్. జి. వో. యితర యువతరంలో ప్రారంభమైన వివిధ రకాల నినాదాలు, నవంబర్ 10న గుంటూరులో ప్రారంభమైన మహాసభల స్వరూప స్వభావాలు అన్నీ కూడా నిన్నటి మహాసభలతో ఒక మలుపు తిరిగాయి. ఒక్క వేదిక మీదకు చేరాయి. శరతులు, హంసపాదులు, వ్యాకరణాది అలంకారాలు లేని ఏకైక 'నినాదం' "ఆంధ్ర రాష్ట్ర సాధన"తో మహాసభల ప్రాంగణం ప్రతిధ్వనించింది. ఆంధ్ర(ప్రదేశ్' మహాసభలు అని యివ్వబడిన ప్రతినిధి ద్వారాలపై గల 'ప్రదేశ్'ను చెరిపేసి పెట్టుకోడమే గాక ఆ మేరకు వేదికపై నుంచి ప్రకటన కూడా చేయించారు.

నిన్నటి సభలో ఏకగ్రీవంగా ఆమోదించిన మరి ఒక తీర్మానంలో యిటీవల పోలీసు కాల్పులకు గురియై అమరజీవులైన వారికి జోహార్లర్పించుతూ వారి ఆత్మశాంతికై ఒక నిమిషం మౌనం పాటించారు. వారి కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. మహాసభవారు పోలీసు కాల్పులపై న్యాయవిచారణ కోరారు.

సమిష్టి వేదిక

మహాసభా వేదికపైనుంచి నిన్నటి నాయకులంతా "ఇది సమిష్టి వేదికగా ఉద్యమాన్ని కృతనిశ్చయంతో ద్విగుణీకృతం చేయాలన్న విజ్ఞప్తి"ని ఏకకంఠంతో చేశారు.

శ్రీ జెజవాడ పాపిరెడ్డి (ఎం. పి) ఆంధ్ర మంత్రులలోను, శాసనసభ్యులలోను గల పదవీవ్యామోహం తెలంగాణా వారిలోకన్నా చాలా ఎక్కువ. వారు కూడా యీ మహోద్యమంలో చేరటానికి ఒత్తిడి తేవాలి" అని హెచ్చరించారు.

82 సంవత్సరాల వయోవృద్ధుడైన నాయకులు శ్రీ నడింపల్లి లక్ష్మీనరసింహారావు పంతులు 16 సంవత్సరాలుగా తాము కంటున్న కల నిజమవుతుందనే నమ్మకం యీ నాడు కలిగింది అన్న విశ్వాసాన్ని ప్రకటించారు.

శ్రీ లచ్చన్న ప్రసంగం

ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ గొతు లచ్చన్న తమ ప్రసంగంలో ప్రధానమంత్రి శ్రీమతిఇందిరాగాంధి ఆంధ్రులపై కక్షతో ఇదంతా చేస్తున్నదని నిశితంగా విమర్శించారు.

వాస్తవానికి నిన్న శ్రీ సి. వి. కె. రావు ప్రభృతులంతా ప్రధాని శ్రీమతి గాంధిని తీవ్రంగా దుయ్యబట్టారు. శ్రీ లచ్చన్న తొలుత, విద్యార్థులు సమైక్యతా నినాదమే యిచ్చారుగాని, ప్రధాని యే మీమార్కత్వంలో చివరికి వారిచేత వేర్పాటు పాలికేక వేయించారు అన్నారు.

ఆంధ్రలో యింత ఉద్యమం జరుగుతున్నా నిర్లక్ష్యవైఖరి వహించటమే గాక ప్రభుత్వం ఉద్యమాన్ని దమననీతితో తుపాకులతో అణచివేయాలనుకుంటున్నది. విద్యార్థులపైన చేయిచేసుముంటే అది చాలా విపరీత పరిణామాలకు దారితీస్తుంది అని ఆయన హెచ్చరించారు.

"బదవతేదీ బంద్, ఆంధ్రబంద్ ఒక అటు తరువాత ఆంధ్రరాష్ట్రమే ప్రకటింపబడింది. ఒక ప్రభుత్వోద్యోగుబుస్సైతం తాముఆంధ్రుల పక్షమాట మరువరాదు అని శ్రీ లచ్చన్న వివరించారు.

భూస్వాములు, స్వార్థపరులు, భూపరిమితి బిల్లు వ్యతిరేకులు ఈ ఆందోళనకు వారణం అనటం అవివేకం, పైగా భూపరిమితి బిల్లుకు ఈ ఆందోళన ఆటంకం అనటం అనుచితం, ఎందుకంటే భూపరిమితుల బిల్లు అయిన మూడు మాసాలకు ఈ ఆందోళన ప్రారంభమైంది. పైగా కేంద్ర, 'బీహార్, యు. పి. ఎం. పి. లలో ఈ భూపరిమితి బిల్లుకు ఎందుకు ఆపింది ? అని ప్రశ్నించారు.

చివరి శ్రీలచ్చన్న ఈఆంధ్ర ఉద్యమం రాజకీయాలకు, పార్టీలకు అతీతమైన ప్రజా ఉద్యమం అన్నారు.

మంత్రుల రాజీనామాలు

ఇందిరాపెండెంటు ఎం. ఎల్. ఎ. శ్రీ వల్లపు రెడ్డి శ్రీనివాసులురెడ్డి మంత్రుల రాజీనామాలను కొంచెమే హర్షిస్తున్నాను. పూర్తిగా హర్షించలేనన్నారు. రాజీనామాలు చేయటానికి తాము తమ ఇండిపెండెంట్ సహచరులు సంసిద్ధంగా వున్నాము కాని, ఇట్లా చేస్తే అసెంబ్లీలో తన ఇష్టారాజ్యం చేయటం శ్రీ పి. వి. నరసింహారావుకు సులభతరం కాగలదని వివరించారు.

ప్రధాని వైఖరిని ఖండిస్తూ శ్రీ శ్రీనివాసులురెడ్డి బంగ్లాదేశ్ విషయంలో ప్రాంతీయ అసమానతలను రూపుమాపటానికి మన సైన్యాన్ని నడిపిన శ్రీమతి గాంధి ఇవాళ ఆంధ్రులకు జరుగుతున్న అన్యాయాలను నిర్లక్ష్యం చేయటం హాస్యాస్పదంగా వున్నది అన్నారు. ఉమ్మడి మద్రాసులో వున్నప్పుడు వేర్పాటు కోరిన కమ్యూనిస్టులు ఇవాళ ఈ సమైక్యతావాదం ఎందుకు చేస్తున్నారో ? నన్న ఆశ్చర్యాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ ఉద్యమం మహాస్వరూపంగా రూపొంది త్వరితంగా లక్ష్యసిద్ధికి మార్గం కావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. శ్రీ జాపూడియజ్ఞనారాయణ (ఎం.ఎల్.సి., అఖిలభారత జన సంఘ ఉపాధ్యక్షులు)మాట్లాడుతూ తెనాలిలో దారుణ కాండ జరిపిన సి.ఆర్.పి. చర్యలను, ప్రధాని వైఖరిని ఖండించారు. మరో రాష్ట్ర న్యాయమూర్తినియమించి న్యాయ విచారణ జరపాలి అని కోరారు.

"ప్రత్యేక రాష్ట్రం వచ్చితీరాలి" అని ఉద్ఘాటించారు.

రాజ్యసభ సభ్యులు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి తమ ప్రసంగంలో ఎం. ఎల్. ఏ.ల చేత ఎం. ఎల్. ఏ. పదవులకు గాక కాంగ్రెసు పార్టీకి రాజీనామా చేయించాలి అన్నారు. తొమ్మిదిమంది మంత్రులు సమైక్యతా నినాదం వదిలిపెట్టేదాకా వారిని అభినందించరాదు అన్నారు. సమైక్య ఆంధ్ర నిష్ప్రయోజనం. ప్రత్యేకాంధ్రకై శపథం చేస్తూ అది సాధించాలి అని ప్రకటించారు.

ఉద్యమంలో చేరిన కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ.లు

అమలాపురం ఎం. ఎల్. ఏ. శ్రీ కుడిపూడి ప్రభాకరరావు, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఎం. ఎల్. ఏ. శ్రీ పల్లా వెంకటరావులు యీ వేదికపై నుంచి ఉద్యమంలో చేరి శపథం తీసుకుంటూ యిటీవల కాంగ్రెసు శాసన సభా పార్టీ ఎంత నిరంకుశంగా జరిగిందో స్పష్టంగా సభవారికి వివరించారు.

శ్రీ ప్రభాకరరావు ప్రతినిధుల కోరికపై శాసనసభ పార్టీలో జరిగినదాన్ని వివరిస్తూ తాము తమ మిత్రులు ఆంధ్రలోగల ఉద్యమాన్ని స్వయంగా ముఖ్యమంత్రి పర్యటించి చూడాలని కోరివున్నామని వారికి తమ మాట లేమాత్రం సచ్చలేదు అని అన్నారు. పైగా ఆయన "మన వారిలోగల పదవీ వ్యామోహాన్ని ఆసరాగా ఇదంతా చేయగలుగుతున్నారు" కాని ఆంధ్ర భవిష్యత్తును తాకట్టు పెట్టే యీ అంశంపై తాము ఏకీభవించలేదు అని తెలంగాణాలో పేరుకుపోయిన ఆంధ్ర వైషమ్యం ఇక సాగరాదని ప్రత్యేకాంధ్ర ఉద్యమానికై ద్వితీయశ్రేణి తృతీయశ్రేణి ఉద్యమదళం తయారుకావాలని శ్రీ ప్రభాకరరావు సూచించారు.

ప్రథమశ్రేణి నాయకులంతా అరెస్టులు అయినా ద్వితీయశ్రేణి అందుకోవాలి అన్నారు.

శ్రీ పల్లా వెంకటరావు ఆవేశంగా మాట్లాడుతూ "ఉద్యమంలో చివరిదాకా ఉంటాను. కాలహరణంపడ్డ. కార్యరంగంలోకి దూకాలి" అన్నారు.

1942 నుంచి కాంగ్రెసు శాసనసభా పార్టీ చరిత్ర చూస్తే మొన్నటి పార్టీ సమావేశంలాంటి దురన్యాయపు సభ, నిరంకుశ ధోరణి ఏ నాడూలేదు. అని ఆయన వివరించారు. ముఖ్యమంత్రిని ఎదిరించబోయిన తమవంటి వారిని దవుర్జన్యంగా నోరు మూయించే యత్నం లాంటిదే ఎలా జరిగిందో ఆయన వివరించారు. చివర కొందరు ఆంధ్ర మంత్రులు వెలుపలికి 'పోలీసు' పోలీసులంటూ పోయారని, (సిగ్గు సిగ్గు అనే కేకల మధ్య) శ్రీ వెంకట్రావు పేర్కొన్నారు.

ఇక యీ దుస్థితిని చూడలేక మూడు తరాల కాంగ్రెసు పార్టీ సభ్యత్వాన్ని వదిలివేశామని ఆయన అన్నారు. విద్యార్థులు,నాయకులు మన సైన్యం. పెసరం ముందు పోదాము. 'నాయకుల' మాట విందాం అన్నారు.

శ్రీ సి. వి. కె. రావు,కాంగ్రెసు ప్రజలకు ద్రోహం చేసింది. చేవుంటే, ధైర్యం ఉంటే వెంటనే ఎన్నికలు జరిపించాలి. "కాంగ్రెసు అభ్యర్థి ఎవరైనా వోడిస్తాను" అని సవాలు చేశారు. ఈ ఉద్యమం అరాచక ఉద్యమంకాదు. ప్రధాని యీ సవాలును ఎదుర్కొనకపోతే మంత్రివర్గం రాజీనామాచేయాలి అన్నారు. హిట్లర్ కాని బ్రిటిష్ ప్రభుత్వం కాని ఇంతటి దారుణంగా ఉద్యమాన్ని అణచలేదని, అంత కన్నా ఎక్కువగా ప్రధాని దమననీతికి పూనుకున్నారని అన్నారు.

శ్రీ ప్రగడకోటయ్య మాట్లాడుతూ, ఈ సమస్య తీవ్రరూపం దాల్చింది. ఆంధ్ర రాష్ట్రంలో తప్ప ఆంధ్రులకు అభివృద్ధి సాధ్యం కానిది అన్నారు. పంచసూత్ర పథకం అనేది కాంగ్రెసు పార్టీ పరిష్కారంకాదు. కేవలం ప్రధాని ప్రకటన మాత్రమే. నాయకులందరికీ నేను మనవి చేస్తున్నాను ఆంధ్ర దేశంలోని కాంగ్రెసువాదులు ఎంతటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నారు. ఆంధ్రఅంతా కమ్ముకొంటే, రెడ్లనరికీరాదు. ఈ ఉద్యమాన్ని వారి మధ్య వైర్యంగా చిత్రీకరించటం దారుణం. ఉద్యమం స్వార్థపరులది అంతకన్నాకాదు. ఈ ప్రజా ఉద్యమం ప్రత్యేక రాష్ట్ర సాధనతోనే ఆగుతుంది" అన్నారు.

ఎం. ఎల్. ఏ. గ్రామీణ పరిషత్ నాయకులు శ్రీ ఎడ్లపాటి వెంకటరావు(తెనాలి)27వ తేదీ నవంబర్ తరువాత ఆంధ్రప్రదేశ్ లేదు. సమైక్యతానినాదాలకుతావులేదు. ప్రత్యేకాంధ్ర ఒక్కటే వినాదం. గ్రామాలలోకి పోయి ఉద్యమాన్ని వివరించాలని ఆమరణ నిరాహారదీక్షలు రిలే నిరాహారదీక్షలు వాడవాడలా జరుగుతున్నాయనివివరించారు. ఆకాశవాణి పక్షపాతధోరణిని, సి. ఆర్. పి.ల ఘోరకాండను ఆయన ఖండించారు.

శ్రీ యలమంచిలి శివాజీ మాట్లాడుతూ ఆంధ్రులకు పేరే రాష్ట్రంలోనే అభివృద్ధి సాధ్యం అన్నారు.

ఆంధ్ర న్యాయవాదుల స్థాయీ సంఘ తాత్కాలిక అధ్యక్షులు ఆంచెలవారిగా శాసనధిక్కారం చేయాలని వేలకొలది అరెస్టు కావాలి అని సూచించారు.

సుప్రీంకోర్టు న్యాయవాది శ్రీ పి. ఏ. చౌధురి ప్రసంగిస్తూ ప్రధాని పథకం ఎన్నడూ కనీ వినీ ఎరుగని విధంగా భారతీయ పౌరసత్వంపై దెబ్బతీసింది అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని రెండు రకాల పౌరసత్వాలను ఏర్పాటు చేసే ఈ పథకం నాగరికతనే కళంకమన్నారు.

ఉద్యమం పేదవారిదే కాని ధనికులది అన్న ఆరోపణలు సత్యదూరాలని ఖండించారు. న్యాయవాదిగా తాము మరొక్క సారి ప్రధానిని హెచ్చరిస్తున్నామని, ప్రధాని ఈ పంచసూత్ర పథకంతో బిల్లు తెస్తే అది రాజ్యాంగ వ్యతిరేకంగా కోర్టులో వీగిపోటం ఖాయమని ప్రకటించారు.

విద్యార్థి నాయకుల హెచ్చరిక

చివర సభను దిగ్భ్రాంతిచేసే ఉద్వేగ వేళలతో ఇద్దరు విద్యార్థి నాయకులు శ్రీయుతులు శ్రీధర్, శ్రీనివాసమోహన్‌లు మాట్లాడుతూ 15 రోజులు గడువుపెట్టి కార్యక్రమాన్ని యిచ్చి ముందుకు రమ్మని ఒక్క వేదికపైకి వచ్చి చేరిన నాయకులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు సమ్మెచేస్తే స్వర్గాలు భూమికి దిగిరావన్నారు. ముఖ్యమంత్రి ఒకసారి కాని వారు తలచితే 'సరకం' అనుభవానికి రాగలదని హెచ్చరించారు. శ్రీనివాసమోహన్ "మరొక శరతు మరొక నినాదంలేదు. ప్రత్యేకాంధ్ర ఒక్కటే లక్ష్యం కావాలి" అని ప్రకటిస్తూ "మాకు ప్రభుత్వ ఉద్యోగులు కాదు లక్ష్యం. ప్రజాద్రోహం చేసిన ఎం. ఎల్. ఏ. లు త్వరగా తెల్పుకోవాలి వారు అని ఈ యువ విద్యార్థి హెచ్చరించారు. మా చదువులు పోతున్నాయి. కొన్నిచోట్ల ప్రాణాలు పోతున్నాయి అన్న విషయం మాకు తెలుసు. కర్ణుడికి ఎన్నిశాపాలో యీనాడు విద్యార్థికిఅన్ని శాపాలు. వంటింటి గుమ్మంలో తల్లి బోరు మంటుంది. గుమ్మంలో తండ్రి బ్రతిమాలుతాడు. విరాలాలకుపోతే గొడవలౌతున్నాయి. పోలీసుల బాధలు, ప్రభుత్వానికి కోపం. ఇట్లా ఎన్ని జరిగినా ఆంధ్ర పౌరుషం ఇక చల్లారదు. భావితరాలకైనా మేలు జరగాలి. ఆంధ్ర రాష్ట్రం కోసం విజయమో వీర స్వర్గమోనన్న తీరున మీము ముందుకు పోతాం" అని వారు హెచ్చరించారు.

నిన్న ఆంధ్ర మహాసభలకు వచ్చిన ప్రతినిధులకుమాంటిస్సోరిస్కూలు ఆడిటోరియం కాని, వివిధసంస్థల వర్గాల నాయకులకు వేదికగాని చాలక క్రిక్కిరిసిపోయారు. వివిధ జిల్లాల్లో జై ఆంధ్ర పతాకాలు పలురకాలుగా పుంటున్నాయన్న దానికి చిహ్నంగా రెండు రకాలుగా రూపొందిన పతాకాలు వేదికకు అలంకరింపబడిపున్నాయి. అయితే పన్నెండు జిల్లాల పటం 'జై ఆంధ్ర' అక్షరాలు, పతాకాల లక్ష్యమూ మాత్రం ఒక్కటే !

నిన్న రాత్రి వివిధ సంస్థల, సంఘాల నాయకులు కేంద్ర కార్యాచరణ మండలి పేర్లను రూపొందిస్తారు.

నిన్న తొలుత ఆహ్వాన సంఘాధ్యక్షులు డాక్టరు యు. వెంకటరత్నం స్వాగతం చెప్పారు.

శ్రీ తెన్నేటి "మనం అంతా ఎంత ఐకమత్యంగా నడుస్తే ఆంధ్రరాష్ట్రం అంత తొందరగా వస్తుంది"వారు. ఆవేశపరులైన వివిధవర్గాల ప్రేక్షకుల దృష్టిని శాంతిపరచి ఆయన సీతో నడవాలి గాన మేమికక్కడకు వచ్చివున్నారు, మీకు మనసులో వున్న ఆకాంక్షయే మాకూ వున్నది. మీ మనోదృష్టికి కానవస్తున్నదేమాకూ గోచరిస్తున్నది." అంటూ ఇకమీదట బేధాభిప్రాయాలకు తావులేదు అన్నారు. కాలహరణం చేయరాదు. భవిష్యత్ కార్యక్రమం నిర్ణయించాలి. ఏకాభిప్రాయంతో వికోణ్ముఖులవై పోవాలి. జయం తథ్యం అని శ్రీ తెన్నేటి ఉద్ఘాటించారు. శ్రీ తెన్నేటి ఒక దశలో ఒక పక్షవల్గోండ ముప్పగు ప్రాంతాల తెలంగాణా పుద్యోగులు, ఆంధ్ర అధికారుల అజ్ఞలను శిరసావహించరాదని తీర్మానిస్తున్నట్లు,ఆంధ్ర అధికారులకు 'హైళ్లు' అందనివ్వరాదని ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొనగా, తాము అటు తరువాత సభాధ్యక్షునిగా బోయ్యం చేసుకుని, "ఈ విషయం ఇక్కడ వున్న మన పుద్యోగులు కూడా విన్నారనే అనుకుంటున్నాను. మనవారు కూడా హైదరాబాద్‌నుంచి వచ్చి [illegible] శిరసావహించడం మానేశారు [illegible] సూచించారు. మరొక [illegible] కాంగ్రెసు పార్టీ [illegible] వలి శాసనసభ [illegible] సమతలకు [illegible]

ఈ 10 వ తేదీన విజయవాడలో జరిగిన ఆంధ్ర మహాసభలో ప్రసంగిస్తున్న శ్రీ తెన్నేటి విశ్వనాథం

కాకినాడ ఐక్య కార్యాచరణ సమితి కన్వీనర్ హెచ్చరిక

కాకినాడ, డిసెంబరు 11 : రాష్ట్ర మంత్రి వర్గములో ఆంధ్ర ప్రాంతమునకు చెందిన 9 మంది మంత్రులు రాజీనామా చేసినందుకు హర్షము తెలియజేస్తూ మిగిలిన ఆరుగురు మంత్రులు కూడా ప్రజాభిప్రాయాన్ని ఆమోదించి రాజీనామా చేసి ఉద్యమంకి సారథ్యంవహించాలనీ ప్రజల వోట్లతో నాయకులుగా ఎన్నిక అయిన మంత్రులు ప్రజల అభిప్రాయాన్ని మన్నించి తక్షణ కర్తవ్యానికి పూనుకోవలసిందిగా తెలియచేయుచూ, మంతివర్గము పునర్వ్యవస్థీకరణము అను ప్రబోధానికి లోను కావలదని ఆంధ్ర శాసన సభ్యులకు తీవ్రముగా హెచ్చరిస్తూ కాకినాడ ఐక్యకార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ కె. జి. రామకృష్ణ ఒక ప్రకటన చేశారు. అటువంటి ప్రయత్నము విరమించవలసిందిగాను, ఆంధ్రలో ఐక్యతకు చీలిక తెచ్చే ఏ ప్రయత్నాన్నిఅయినాఆంధ్రజాతి ప్రతిఘటించగలదని ముఖ్యమంత్రికి ప్రత్యేక హెచ్చరిక శ్రీ రామకృష్ణ చేశారు.

జిల్లాలోని ప్రముఖ కాంగ్రెసువాదులను రాజీనామా చేయని ఆరుగురు మంత్రులలో ఒకరుపోనుద్వారా కబుర్లు పెట్టుతూ, సమైక్యతా సమావేశములు ఏర్పాటు చేయవలసిందిగా కోరియున్నట్లుగా తెలిసిందనీ, అది గర్హనీయమైన చర్య అనీ ఐక్య కార్యాచరణ సమితి ప్రతినిధి ఒకరు తెలియజేయుచున్నారు.

కూచిపూడిలో పెద్ద ఊరేగింపు

తెనాలి, డిసెంబరు 11 : ప్రధానమంత్రి పంచసూత్ర పథకానికి నిరసనగాను, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కొరకు మొన్న కూచిపూడి గ్రామంలో మహిళలు, హరిజనులు, విద్యార్థులు, ప్రజలు సుమారు రెండువేలమంది 15 ట్రాక్టర్లలోను, మూడు లారీలు, ఒక టూరిస్టు బస్సు, 15 మోటారు సైకిళ్లలోను (బ్రహ్మాండమైన పూరేగింపు జరిపారు. ఈ పూరేగింపు దాదాపు 20 గ్రామాలు గుండా వెళ్లగా ప్రతి గ్రామంలోనూ ప్రజలు కలిశారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ పూరేగింపు రాత్రి 10 గంటల వరకు కొనసాగింది.

రావికంపాడు గ్రామానికి చెందిన స్వాతంత్ర్యయోధుడు, 70 సంవత్సరాల వయోవృద్ధుడు శ్రీ ఉయ్యూరు వెంకట్రామయ్య మొన్నటి నుంచి గ్రావఅడ్డరోడ్డు వద్ద ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు.

వేమూరు గ్రామానికి చెందిన శ్రీ ఎస్. ప్రకాశ్ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కొరకు నిన్నటి నుండి ఆమరణ నిరాహారదీక్ష జూనారు.

ఆంధ్ర ప్రాంత ఉద్యమంలో శాసనసభ్యుల కర్తవ్యం

శ్రీ ఐ. బి. రామకృష్ణారావు సూచన

విజయవాడ, డిసెంబరు 11 : ఆంధ్ర ప్రజలకు వ్యతిరేకంగా చూపబడుతున్న వివక్షను జరుగుతున్న మోసాన్ని ప్రతిఘటించుటకు పాగిచే ఉద్యమంలో కీలకమైన దశ ప్రారంభం అయిందనీ, ఆంధ్ర ప్రజల అభిప్రాయానికి 9 మంది ఆంధ్ర ప్రాంత మంత్రులు ఇదివరకే తలఒగ్గారనీ,ఇక ఇప్పుడు ప్రజల ఆకాంక్షలను సరిగా వ్యక్తం చేయుటం ఆంధ్రప్రాంత శాసనకర్తల (లెజిస్లేటర్స్) — ప్రధానంగా అధికారపక్షానికి చెందిన శాసన కర్తల—విద్యుక్త ధర్మమనీ, ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ.ల సంఘం అధ్యక్షుడు, శ్రీ ఐ. బి. రామకృష్ణారావు, ఆంధ్ర ఉద్యోగులు, యూనియన్‌ల సంయుక్త సంఘం తరపున ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వేర్పాటు కోర్కె వదులుకొనుటకు, దాని బదులు తెలంగాణా ప్రాంతీయ సంఘం, ప్రత్యేక బడ్జెటు కొనసాగించాలని అంగీకరించబడినట్లు ఢిల్లీలో 9 వ తేదీన ముగ్గురు తెలంగాణా మంత్రులు చేసిన ప్రకటన పూర్తిగా అర్థరహితం అనిఆయన విమర్శించారు. ప్రాంతీయ సంఘం, ప్రత్యేక బడ్జెటు మొదలైన సంస్థలు తెలంగాణా వారికి వేర్పాటువలన కలిగే ఫలితాలను సమకూరుస్తాయని మాత్రమే ఆ ప్రకటనలో ఇమిడివున్న అర్థం అని శ్రీ రామకృష్ణారావు పేర్కొన్నారు. రెండు మూడు జిల్లాలలో తప్పించి, ఆంధ్రప్రాంతంలో పరిస్థితి మామూలుగానే వున్నదని వారు అన్నట్లు కూడా తెలియవచ్చింది, ఈ విధంగా అని వున్న మాట నిజమే అయితే, మామూలుస్థితిలో వున్న జిల్లాలలో, వారు పర్యటన జరిపి, పంచసూత్ర పథకాన్ని ప్రజలు ఆమోదించేట్లు చేయటానికి ప్రయత్నించాలని ఆయన సూచన చేశారు. పోలీసు బలం ద్వారా, ప్రజాభిప్రాయాన్నిఅణిచే ప్రయత్నం జరుగుతున్నదని అన్నారు. భూసంస్కరణలను వ్యతిరేకించుటకు స్వార్థవర్గాలవారు ఈ ఆందోళనను తెచ్చిపెట్టారనే ఆరోపణ తప్పుదారి పట్టించటానికి పన్నుగడ మాత్రమే అని ఆయన విమర్శించారు. దీనివలన మోసపోయేవారు ఎవరూ వుండరని అన్నారు.

ఈ పరిస్థితిలో ముల్కీ నిబంధనల అంతర్యాన్ని, ప్రాంతీయ కమిటీని (ప్రత్యేక బడ్జెటును ఆంధ్రప్రాంత లెజిస్లేటర్‌లు, సరిగా అర్థంచేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రాంత భావిభాగ్యోదయం ముఖ్యసమస్య అనీ, అంతే తప్ప కొన్ని ప్రభుత్వ ఉద్యోగ స్థానాలకు ప్రమోషన్‌లు, ప్రభుత్వ ఉద్యోగాలు ముఖ్యం కావని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు కనుక ఆంధ్ర ప్రజా ప్రతినిధులు తడబడితే, ఆంధ్రను శాశ్వతంగా విక్రయించినవారు అవుతారని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి ప్రకటన : గుడివాడ కార్యాచరణ సమితి ఖండన

("స్వకీయ విలేఖరి")

గుడివాడ, డిశంబరు 11 ఆంధ్ర ప్రాంతంలో చాలా తీవ్రంగా మారుమూలలకు కూడా వ్యాపించిన ఆందోళనలు మళ్ళపెట్టి, ప్రధాని పథకానికి రాష్ట్రంలో గణనీయమైన సంఖ్యలో ప్రజలు ఆమోదం తెలిపినట్లు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ముఖ్య మంత్రి చిత్రించుట పట్ల గుడివాడ పట్టణ కార్యాచరణ సమితి కార్యవర్గం తీవ్ర నిరసన తెలియజేసింది.

కోస్తా ఆంధ్ర ప్రాంతంలోని రెండు, మూడు జిల్లాలలో మాత్రమే భూస్వామ్య వర్గాలు నున్నగు వారికుట్ర ఫలితంగా యీ ఆందోళన సాగుతున్నట్లు ప్రధానికి తెలంగాణా మంత్రుల నిరమణను ప్రస్తావించి, వీరు వాస్తవ విదూరమైన దురుద్దేశపూర్వకంగా ఈ ప్రకటన చేశారని ఈ సంఘం తీర్మానించింది.

జై ఆంధ్ర పతాకావిష్కరణోద్యమం

నందిగామలో 45 మంది అరెస్టు : బందరు, గుడివాడలలో నిషేధాజ్ఞలు

విజయవాడ, డిశంబరు 11 : ఆంధ్ర ప్రజాపరిషత్ పిలుపు నందుకుని ప్రభుత్వ కార్యాలయాలపై జై ఆంధ్ర పతాకావిష్కరణ ఉద్యమం నేడు జిల్లాలో ప్రారంభమయింది.

నేటి ఉదయం ఈ సందర్భంగా నందిగామలో 45 మందిని ఏడుగురు కళాశాల అధ్యాపకులు సహా అరెస్టు చేసినట్లు కూడా అధికారికంగా తెలిసింది.

నందిగామ తాలూకా కార్యాలయంపై నేటి ఉదయం 45 మంది ఆందోళనకారులు జై ఆంధ్ర పతాకను ప్రతిష్ఠించాలని ప్రయత్నం చేశారు. 11.30 గంటల వేళ అధ్యాపకులే గాక 10 మంది ఎన్. జి. ఓ. లు కూడా గల 45 మందిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నట్లు, జిల్లా పోలీసు అధికారి శ్రీ కె. వి. శ్రీరాంకుమార్ పేర్కొన్నారు.

ముందు జాగ్రత్తకై నందిగామలో తాలూకాఫీసు పరిసరాలలో 200 గజాల దూరం దాకా 144వ సెక్షన్ విధించారు. అదే విధంగా జిల్లా ముఖ్య పట్టణం బందరు ప్రభుత్వ కార్యాలయాల ప్రాంతాలలో కూడా 200 గజాల మేర 144వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు జారీచేశారు. [illegible] పైతం [illegible] నిషేధాజ్ఞలు [illegible] జిల్లాలో దాడి చేసినట్లు ఆరోపింపబడిన 10 మందిలోను 7 గురిని ఇంతవరకు అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు కోహూరు జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు. తతిమ్మా వారుకూడా ఆ వూరి వారే.

గుంటూరులో సత్యాగ్రహం: పలువురి అరెస్టు

గుంటూరు, డిశంబరు 11 : ముల్కీ వ్యతిరేక ఆందోళనలో నేడు గుంటూరులో ప్రజా పరిషత్ ఆధ్వర్యాన కలెక్టరు కార్యాలయము, తాలూకా కార్యాలయము వద్ద సత్యాగ్రహము పికెటింగ్ జరుపుటలో నూతన దశ ప్రారంభమైనది. సత్యాగ్రహులు శ్రీ కె. సుబ్బారెడ్డి, మరి నల్గురు తాలూకా కార్యాలయము వద్ద, కలెక్టరు కార్యాలయము వద్ద యువజన సేవ కన్వీనరు శ్రీ ఎం. ఉదయభాస్కరరావు మరి [illegible] అరెస్టు అయ్యారు.

[illegible] పరిషత్తు కార్యాలయమునుండి, [illegible] గుడివాడ, చంద్రమౌళి, ఎల్. [illegible] గోదాం [illegible]

తెలంగాణా ఎన్. జి. వోల సంఘం ప్రకటన

ప్రధాని పథకం తెలంగాణా ప్రజలకు నష్టదాయకం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 11 : తెలంగాణా ఎన్. జి. ఓ. ల సంఘ కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై ప్రధాని పంచసూత్ర పథకాన్ని నిరాకరించినదని ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి నేడిక్కడొక ప్రకటనలో తెలియజేశారు.

ఈ పథకం ముల్కీ ఉనికిని నిరాకరిస్తున్నదని, అలాగే రాజధానిలో ఉమ్మడి పోలీసు వ్యవస్థవల్ల అవాంఛనీయమైన ఫలితాలు రాగలవని తెలంగాణా వారి న్యాయమైన హక్కులు పోగలవని కార్యవర్గం భావించింది.

పంచసూత్ర పథకానికి అనుగుణంగా కేంద్రం రూపొందిస్తున్నశాసనం రాజ్యాంగం ద్వారా తెలంగాణా ప్రజలకు హామీ ఇవ్వబడిన ప్రాథమిక హక్కులకు వ్యతిరేకమని ఈ సమావేశం ఖండించింది.

తెలంగాణా ప్రజల ఆశలను, ఆశయాలను ప్రాంతీయ సంఘం ప్రతిబింబిస్తున్నదని, దీన్ని రద్దుచేయాలన్న వాదన అర్థం లేనిదని పేర్కొన్నారు.

తెలంగాణా ప్రజలను కాంగ్రెసు పార్టీ మోసంచేసిందని, అందుచేత ప్రత్యేక తెలంగాణా ఏర్పడినప్పుడే ఈ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కారం కాజాలవని కార్యవర్గం తీర్మానించింది.

తెలంగాణా పంచాయతీ ఉద్యోగులు ప్రత్యేకంగా రాష్ట్ర సంఘం ఏర్పాటు చ

గంటల పంచాంగం

శ్రీవరీధావినం.మార్గశిర శుద్ధ షష్ఠి
1972డిసెంబరు 12 మంగళవారం

శుద్ధ షష్ఠి ప. 12–27, ధనిష్ఠ ప. 8–19, వర్జ్యం ప. 3–42 ల 5–20 కు.

డిసెంబరు 13 బుధవారం శుద్ధ సప్తమి ప. 12–24, శతభిషం ప. 8–57, వర్జ్యం ప. 3–19 ల 4–55 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒరు లేఖనని నొజవరించిన
సరవరి యుత్పియవలి తన మనంబునకును దా
నొరులకు నవి సేరుగుకునికి
నరాయణము పరమ ధర్మసథములు కెల్లన్
(సుపాలారతమాల)

శ్రీవరీధావినం. మార్గశిర శుద్ధ షష్ఠి
మంగళవారం

చెయినాలో ఆహారధాన్యోత్పత్తి

భారతదేశంలో ఆహారం పరిస్థితిని గురించి విలేఖలలో చర్చలు జరుగుతున్నాయి. కొందరు నాయకులు రానున్నరోజులు బాగా ఉండవని ప్రచారంచేస్తూ ఉంటే, మరికొందరు అంత ప్రమాదం ఏమీలేదని అంటున్నారు. మొత్తం మీద ఆహార వస్తువుల కొరత ఎంతో కొంత వస్తుందని మాత్రం అందరూ అనుకుంటున్నారు. ఈ సందర్భంలో ఆసియాఖండానికే చెందిన చెయినా ఆహారం పరిస్థితిని గురించి జరిగే చర్చలు భారతదేశంలో ఉండేవారికి ఆసక్తికరంగా ఉండక మానవు. కొంత కాలంగా చెయినాకి అమెరికాలో, పశ్చిమ యూరపులో మంచిపేరు వస్తున్నది. శ్రీ మావ్‌త్సెటుంగ్ నాయకత్వం కింద ఆ దేశం విశేషమయిన అభివృద్ధి సాధించినదని ఎందరో అనుకుంటున్నారు. తక్కిన కమ్యూనిస్టు దేశాలవలెనే చెయినా కూడా సంపూర్ణమయిన సమాచారాన్ని వెలువరించదు. 'నవుణులు' బయట పడిన సమాచారాన్ని అనుశీలించి, పరస్పర విరుద్ధమయిన సమాచారాన్ని తూచి, ఇతరంగా వెలువడిన సమాచారంతో పోల్చి కొన్ని అంచనాలు వేస్తారు. వీటిలో ఎంత నిజం ఉంటుందో చెప్పటం కష్టం. కొన్ని దశాబ్దాల తరువాత అసలు నిజం తెలియవచ్చు. అంతదాకా ఇటువంటి అంచనాలని గమనించినా ఫరవాలేదు. ఈ ఏడు భారతదేశం ధాన్యాల పంట పది కోట్ల టన్నుల మీద కొంత ఉండవచ్చు. మన జనాభా కన్నా సుమారు ఒకటిన్నర రెట్లు అధికం జనాభా కల చెయినా ఆహార ధాన్యాల ఉత్పత్తిని గురించి ఇంతవరకూ స్థిరమయిన లెక్కలు వెలువడలేదు. 1971 లో పంట సుమారు 24.6 కోట్ల టన్నులు ఉంటుందని చెయినా ప్రభుత్వం అన్నది. 1972 పంట అనుకున్న దానికన్నా 1కోటి టన్నులు తక్కువ వుంటుందని శి చౌఎన్‌లాయికొందరు విలేఖరులతో అన్నారుట. 1957 లో చెయినా ఆహార ధాన్యాల ఉత్పత్తి 18.5 కోట్ల టన్నులని అధికార వర్గాలవారు అన్నారుట. ఈ అంకె నిజమని అంగీకరించినా, ఏటా 1 శాతం అభివృద్ధి ఉందనుకుంటే, 1971 లో పంట మొత్తం అధికారులు ప్రకటించిన దానికన్నా చాలా తక్కువగా ఉంటుంది. అధ్యక్షుడు మావ్ మనుష్యులని మార్చటానికి ఎంతో ప్రయత్నం చేస్తున్నారు. తమ వ్యక్తిపూజ విషయంలో ఆయన విశేషమయిన విజయాన్ని సాధించగలిగారు కాని, వ్యవసాయంవిషయంలోమాత్రం ఆయన అంత నెగ్గలేకపోయారనిపిస్తుంది. ఐతే, భారతదేశంలో ఉండేవారికి చెయినావారు సాధించలేకపోయినది పంతోషకారణం కాజాలదు. జనాభా లెక్కలప్రకారం ఎంత చెనకపడి ఉన్నా భారతదేశంకన్నా చెయినా దేశమే తలసరి వ్యవసాయోత్పత్తి విషయంలో ముందంజ వేస్తున్నదని గమనించాలి. అసలు ఉత్పత్తి విషయంలో, ఆ ఉత్పత్తి పరిశ్రమలకి సంబంధించిన దయినా సరే, వ్యవసాయానికి సంబంధించినదయినా సరే, భారతదేశం చూసి నేర్చుకొన గలిగినది ప్రజాస్వామ్యాలయిన పాశ్చాత్య దేశాలు, జపాన్‌ల వద్ద తప్ప కమ్యూనిస్టు దేశాల వద్ద కాదేమో అంటే అతిశయోక్తి కానేరదు,

ముల్కీ అత్యాచారాలు జరుగుతున్నాయా?

రాష్ట్రంలో బయలుదేరిన ముల్కీ గోలలో రాష్ట్ర ప్రభుత్వంలోని ఆంధ్ర సిబ్బంది పదిరోజుల సమ్మెకు ఉపక్రమించడంతో మూడవ ఘట్టం ప్రారంభమైంది. పది రోజుల తర్వాత సమ్మెను కొనసాగించడమో, ఆపు చెయ్యడమో పరిశీలిస్తారు. తెలంగాణా సిబ్బంది డిశంబరు పన్నెండవ తేదీన లాంఛనపు సమ్మె చేస్తామన్నారు. ఆంధ్ర సిబ్బంది ముల్కీకి, ప్రాంతీయీకరణకు వ్యతిరేకంగాను, తెలంగాణా సిబ్బంది అనుకూలంగాను ఈ సమ్మెను ఉద్దేశించారు.

తెలంగాణా సిబ్బంది పూనుకున్న సహాయ నిరాకరణఉద్యమం తీవ్ర ఫలితాలకు దారి తీసేదిగా ఉన్నది. తెలంగాణాలో ఉన్న ఆంధ్ర సిబ్బందిని వెలివెయ్యడం వారి లక్ష్యం. నరంగల్లు, నల్లగొండ మున్నగు పట్టణాలలో పెద్ద ఉద్యోగులలో చిన్న ఉద్యోగులు సహకరించడం లేదు. మంచి నీళ్ళు గూడా పుట్టకుండా చేస్తున్నారని అరోపిస్తున్నారు. కొంతమందిపై చెయ్యి చేసుకున్నారు. కొందరు ఉంటున్న ఇళ్ళ యజమానులవద్దకు వెళ్లి ఆ ఆంధ్ర ఉద్యోగిని పంపించకపోతే కొంపకు నిప్పు పెడతామని గూడా బెదరించినట్లు ఆరోపణలు ఉద్యోగసంఘ కార్యాలయానికి అందినాయి. అప్పుడు ఆ ఉద్యోగి సెలవు పెట్టడం, కుటుంబాన్ని సురక్షిత ప్రాంతాలకు చేర్చుకోవడం అయిపోతోంది.

ముఖ్యమంత్రి జిల్లాలోనే దాదాపు ముప్పయి కుటుంబాలు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సహా వలస బయలుదేరవలసిన పరిస్థితి. అధికారంలో ఉన్నవారు గాని, లేనివారు గాని తమంత తాము అట్టి పర్యవసాన బహిరంగంగా ఖండించకపోవడం ఆంధ్ర ఉద్యోగులకు బాధగా వున్నది. అంతేకాదు 1969 ముల్కీ జ్ఞాపకానికి వచ్చేట్టు చేస్తున్నదంటున్నారు.

అప్పుడు ఉపాధ్యాయులను తరలించారు. ఇతర ఉద్యోగులు వెళ్లిపోయే పరిస్థితులు కల్పించారు. తెలంగాణా మంత్రులు శాఖాధిపతి క్రింది ఉద్యోగందాకా ప్రాంతీయీకరణ చెయ్యాలన్నారు. ఆంధ్ర మంత్రులు సహేమిరా దానికి అంగీకరించలేదు. తమ సీట్లారు దాకానే ఉండాలన్నారు. సివిల్ అసిస్టెంటు సర్జన్లు, జూనియర్ ఇంజనీర్ల దాకా రక్షణల పరిధిలోకి తెలంగాణా మంత్రులు వచ్చేట్టు చెయ్యగలిగారు. కేంద్రం ద్వారా సాధించలేని పని ఆ ఉద్యోగులు తెలంగాణా ప్రాంతంలో ఉండలేని పరిస్థితి ద్వారా తెలంగాణా సిబ్బంది సాధించదలచినదని ఆంధ్రఉద్యోగులు ఆరోపిస్తున్నారు. అదనపు పదవులు సృష్టించిఅందు వల్ల ఉన్నవారికి పదవులు పోకుండా అయ్యే సార్థకమైంది. ముగ్గురిది ఒక పాయ్యి. మరి ముగ్గురిది మరో పాయ్యి. మిగతా లొమ్మందుగురు ఒకచోట మటుకు కూర్చుంటున్నారు. వారు పెట్టుకున్న లక్ష్యం సాధనకు ఎంతవరకు కలసి ఉండగలరో కాలమే చెప్పాలి.

ప్రజాభిప్రాయం వారికి రోజురోజుకు అర్థమవుతోంది. ఆంధ్ర మంత్రులు రాజీనామా నివ్వాలని ఆంధ్రప్రాంతం వారు, తెలంగాణా మంత్రులు రాజీనామా నివ్వాలని తెలంగాణా ప్రాంతంలో వారు కొందరు అంటున్నారు. రాజీనామా నిచ్చి సమస్యల్ని ఏమి చెయ్యమంటారు అని ఉభయప్రాంతాల మంత్రుల ప్రశ్న.

నమైక్యాంధ్ర ఉండాలంటే నిర్బంధంగా ఉండాలని ఆంధ్రులు, నిబంధంగానే సమైక్యంగా ఉందామని తెలంగాణావారు అంటున్నారు. తెలంగాణా వారిలో ఉన్న ఐక్యత, దూరదృష్టి, కార్యసాధకత్వం ఆంధ్రులలో గూడా ఉంటే ఈ వ్యవహారం ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉన్నది. అది ఎంతవరకు సాధ్యమో కాలమే బుజువు చెయ్యాలి.

—వి. ఆర్.

రాష్ట్ర రాజకీయ సమీక్ష

ఖర్చు ఆంధ్ర బడ్జెటుకు తగిలించాలని తెలంగాణా మంత్రులు వాదించారు ఆంధ్ర మంత్రులు అందుకు అంగీకరించలేదు. ప్రధానమంత్రి పరిష్కారం మేరకు వచ్చిన భిల్లు ముసాయిదా ఆంధ్ర మంత్రులకు ముఖ్యమంత్రి చూపించలేదని ఆంధ్ర మంత్రులు మ్రింగలేక, బాధ పడ్డారు.

తెలంగాణాకు ఏమి సాధించాలో, ఏమి సాధించగలరో తెలంగాణా మంత్రులకు తెలుసు. ఆ విధంగా వారు సాధించగలుతున్నారు. ఆంధ్రమంత్రులు 15గురుతో 'ఆంధ్రానాం అనేకత్వం' అన్న నానుడి



చెయ్యి చేసిన పాపం

ఒక ఆశ్రమంలో ఒకముని ఉండేవాడు. ముని ఆశ్రమంలో ఒక పూలతోట వేశాడు. పూలతోట పనిలో ముని చాలా శ్రద్ధగా ఉండేవాడు. అందుచేత ఆ పూలతోట చాలా అందంగా ఉండేది.

అప్పుడప్పుడు, ఒకఅవుటలాన ఆ పూలతోట చొరబడి మొక్కలను తినేస్తుండేది. అందుచేత ముని కి ఆ అవుమీద చాలా కోపం ఉండేది. ఒకనాడు అవు పూలమొక్కలను తినేస్తుండగా ముని చూశాడు. వెంటనే

భక్తరంజని

అతను ఒక కర్రను బలంగా అవు మీదకు విసిరాడు. ఆ కర్ర గట్టిగా తగలడం వలన అవు వెంటనే చనిపోయింది.

'ముని గోహత్య చేశాడు' అని చుట్టుపక్కల ఉన్న ప్రజలు అనుకొంటుండేవారు.

దానికి సమాధానంగా ముని 'నా చెయ్యి కర్రను విసిరింది. ఆ దెబ్బకు అవు చనిపోయింది. చేతికి అధిష్ఠాన దేవత యిండుడు. అందుచేత గోవును చంపిన పాపం యిండునికి చెందుతుంది. కాని, నాకు యేమీ సంబంధం లేదు' అని అనేవాడు.

ఈ సంగతి యిండుడికి తెలిసింది. అప్పుడు, యిండుడు ఒక వృద్ధుని రూపంలో మునివద్దకు వచ్చాడు. ముని ఆ వృద్ధుణ్ణి గౌరవించాడు.

వృద్ధుడు ఆశ్రమంలో వి పూలతోట చూసి 'బాబూ! యీ పూలతోట చాలా బాగుంది. దీన్ని యెవరు వేశారు?' అని మునిని అడిగాడు.

'నేనే నేశానండి' అన్నాడు ముని.

'నువ్వే వేశావా, బాబూ?' అని వృద్ధుడు మళ్లా అడిగాడు

'అవునండి, నా చేతులతో నేను స్వయంగా యీ తోటను వేశాను. ఈ తోటేకాదు, యీ ఆశ్రమం కూడా నా చేతులతో నేనే కట్టాను' అని చెప్పాడు ముని సగర్వంగా.

'బాబూ! యిక్కడ యేదో ఆవును చంపారని విన్నాను, అదేమిటి?' అని వృద్ధుడు, ముని ని ప్రశ్నించాడు.

'అదాండి! నా చెయ్యి కర్రను విసరింది. ఆ దెబ్బకు ఆవు చనిపోయింది. అందుచేత చేతికి అధిష్ఠాన దేవత అయిన యిండుడికే పాపం' అన్నాడు ముని మామూలుగా.

'అయితే, బాబూ! నీ చేతులచేసిన పూలతోట, ఆ శ్రమం నీవిని, నీ చెయ్యిచేసిన గోహత్య మాత్రం యిండుడినా?' అని వృద్ధుడు ముని ని తిరిగి అడిగాడు.

అప్పుడు, ముని తన తప్పు తెల్సుకొని వృద్ధుని కాళ్లమీద పడ్డాడు. తరువాత ముని గోహత్య పాపం పోగొట్టుకొనడానికి తపస్సు చేయడం ప్రారంభించాడు.

—మహేష్.

[గత సంచిక తరువాయి]

విశాలాంధ్ర విభజన-2

శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు

విడిపోవడం కూడదు

క్రాబట్టి—ఇరవై జిల్లాల యొక్క రాజ్యము ఏదో అన్యాయము జరిగినదంటూ ఎనిమిది జిల్లాల రాజ్యంగా మార్చుకోవాలని తెలంగాణావారు గాని, లేక అది పన్నెండు జిల్లాల రాజ్యంగా మారాలని ఆంధ్రదేశం పెద్దలు వాంఛించడంగాని సమయోచితము గాదు. సమంజసమూ గాదు. పంజీస రెడ్డి, బ్రహ్మానందరెడ్డిగారలు తెలంగాణా ప్రాంతానికి న్యాయం చెయ్యలేదనే భావం కలగడం, లేదా ఈ నాడు తెలంగాణా వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండగా ఆంధ్ర ప్రాంతానికి న్యాయం జరగలేదని వారు భావించడం ఇది చాలా దురదృష్టకరము. పరిపాలనా బాధ్యతనిర్వహించేవారు, మంత్రులు, శాసనకర్తలు, మేమే సర్వజ్ఞులమని అనుకోక, అనుభవజ్ఞులైన పెద్దల, పండితుల, శ్రేయోభిలాషుల న్యాయమైన సలహాలను పాటించి రాష్ట్ర ప్రజల పురోభివృద్ధికి కృషి చెయ్యవలెనని కాంక్షించే వాణ్ణి నేను. అంతేగాని పరిపాలకులు న్యాయం చెయ్యక, పరిపాలనలో జాప్యంవల్ల ఉద్యోగస్థులకు, ప్రజలకు ఇబ్బందులు కలుగనీక వారంతటవారే యేవరి ప్రమేయము లేకుండా సుప్రీంకోర్టుకు అప్పీలు చేసెదరా? పరిణామవల్లి. నందిగామ వీరాంజనేయశర్మ

కృషి అవసరం

అర్యా, ముల్కీ వివాదం మన నాయకుల అనైక్యతవల్ల ఇరు ఆంధ్రరాష్ట్రాలు ప్రత్యేకరాష్ట్రం కోసరమై ఇరు ప్రాంతపు ప్రజల ఆందోళన అనర్థదాయకమైంది. ప్రజల కోరికలు మన్నించే ప్రభుత్వాలు లేవు. ప్రజలు నాయకులను అనుసరించాలి. లేదా భయంకరమైన వాతావరణం ఏర్పడుతుంది. ఆందోళనల ఫలితంగా తెలంగాణా చాలావరకు అభివృద్ధి చెందింది. ఇకనైనా ఆంధ్ర నాయకులు మేల్కొని కర్నూలునకు ఉపముఖ్యపట్టణ పరపతి సంపాదించి, ఆంధ్ర ప్రాంతాభివృద్ధికి కృషి చేయుదురని ఆశించుచున్నాను.

ఎం. శ్రీనివాస్,
(పుత్తూరు) కార్యదర్శి,
ఆశిత కళామండలి.

ప్రజల దీక్ష

అర్యా, నీవు సంపాదకీయము, సంపాదకుని వ్యాఖ్య 54 సంవత్సరముల నుంచి రాజకీయములో ఉన్న నా వంటి వారిని ఉత్సాహపరచినవి.

ప్రసుత్తము ఉద్యమంలో ప్రజల దీక్ష చాలా పట్టు గలిగి యున్నది. నరతులు లేని ఆంధ్రప్రదేశ్ లేదా ఆంధ్రరాష్ట్రము మిగతా రాష్ట్రాలతో సమానత లేదు.

నిరుడు మా వోట్లు అర్థించి, మంత్రి పదవులు చేబట్టి మొదటివరకు మా అభిప్రాయములు ప్రతిబింబింపచేసి, ఇప్పుడు ఇలా ధోలాయమానములైన వారికి ప్రజల మాట ఇదే— రాజీనామా చేసిన తర్వాతనైనా ఆంధ్రులకు జరిగిన మహాపరాధము సమ్ము చేయకపోతే, మాతో కలసి ప్రత్యేక రాష్ట్రమునకు ఉద్యమం బిగించు కొనదమే.

పలములు కోసి, ఉద్యోగములు తీసివేసిన ఉద్యోగస్థుల సంగతి ఆంధ్రరాష్ట్రమే చూచుకుంటుంది.

(తగుకు) దా. గాడేపల్లి సూర్యనారాయణ మూర్తి.

జటిల సమస్యలు

ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యపట్టణసమస్య, హైదరాబాద్ ముఖ్యపట్టణానికి ఎనిమిది జిల్లాల పరిమితిగా ఉండవలసిన దురదృష్టకరమైన పరిస్థితి, కృష్ణా, గోదావరి నదీ జలాల విభజన, ఇవి చాలా జటిలమైన సమస్యలు. తోగడ హైదరాబాద్ రాష్ట్రం కృష్ణా, గోదావరి జలాల విషయంలో మహారాష్ట్ర, మద్రాసు, కర్నాటక ప్రభుత్వాలతో బన్నందాలు పాడి ఉండి గూడా తనకు రావలసిన న్యాయమైన భాగాన్ని ఈ నాడు పొందలేకుండా పోతున్నది. కాబట్టి ప్రజాస్వామ్యయుగంలో ప్రపంచ శక్తుల యొక్క ప్రభావం భారత సమాఖ్యపైన, భారత సమాఖ్య యొక్క ప్రభావం రాష్ట్రంపైన ఉండడం సహజం. పంచ్రదేశపుల ద్వారా ఈ సమస్యలు పరిష్కారం చేసుకోవాలి. మనం భారతీయులము. తదుపరి ఆంధ్రులము.

విభజని కోరేవారెవరు?

రాష్ట్రం విడిపోవాలని చెబుతూ ఉన్న డా. జి. ఎస్. మేల్కోటే కర్నాటకుడు, స్వామి రామానంద తీర్థకు కుడిభుజం. ఆదేవిధంగా తెన్నేటి విశ్వనాథంగారు క్రొవ్విడి లింగరాజుగారు డా. ఎ. బి. నాగేశ్వరరావుగారు, నడింపల్లి లక్ష్మీ నరసింహారావుగారలు వీరు ప్రకాశంగారి కుడి భుజాలు. విశాలాంధ్ర ఉద్యమానికి మేము గుంటూరులో హిందూకాలేజి సభలో మాట్లాడిన సందర్భంగా, శ్రీ నడింపల్లి నరసింహారావుగారి ఇంటిలో భోజనం మాకు ప్రాప్తించి ఉండెను. వారంతా ఈ నాడు రాష్ట్రం రెండు భాగాలుగా కావడం అనివార్యమని భావించడం చాలా దురదృష్టకరం. ఈ పెద్దలంతా, ఒక సమావేశం చేసి ముల్కీ సమస్యను విజ్ఞతతో, ఎవరికీ నష్టం లేకుండా సర్దుబాటు చేసుకొని సహజీవనం చెయ్యవలసి ఉన్నది. ఒక రాష్ట్రంగా ఉండవలసినదే ఉభయులూ త్యాగాలకు సిద్ధం గావాలి. వేరే మార్గం లేదు. అప్పుడే ఆంధ్ర జాతికి ఒక నాయకత్వం అభిస్తుంది. మనకు ఢిల్లీలో ఒక పేరు, ప్రతిష్ఠ అంటూ ఉంటుంది. మన సమస్యలు తొందరగా పరిష్కారమైతే ఆంధ్రదేశంలో వ్యవసాయంతోపాటు పరిశ్రమలు గూడా అభివృద్ధి చెంది— అన్నిటికీ మూలకారణమైన ఈ నిరుద్యోగ సమస్య పరిష్కారం కాగలదు. ఈ దారివదిలిపెట్టి ప్రజా ఉద్యమాన్ని సృష్టించి, అందులో విద్యార్థులను ముందుబెట్టి, తెలంగాణాలో ఆంధ్ర ప్రాంతాల్లో ప్రాణ త్యాగాలుచేసి రాష్ట్రాన్ని రెండు ముక్కలుగా కోయిస్తుకొని సాధించగల్గినటువంటిస్థితిలో ఉండదు కాబట్టి నా సమోవేదనను ఆంధ్ర, తెలంగాణా ప్రజలకు నివేదిస్తున్నాను.

(అయిపోయింది)

పాఠకుల లేఖలు

ప్రత్యేక ఆంధ్ర కోరాలి

అర్యా, ఆంధ్రులకు కలిగిన అన్యాయములను, ఆంధ్రమంత్రులు చూస్తూ ప్రజలు తిరస్కరించిన, రాజీనామాకు సిద్ధమనిపేర్లో వింటున్నాము. కాని రాజీనామా చేయడములేదు. న్యాయము కోసము పోరాడిన ఎన్.జి.వో. ల జీతాలు యివ్వడము లేదనడం, విద్యార్థులను తుపాకీ గుళ్ళతో కాల్చివేయడం న్యాయంకాదు. తక్షణం ఆంధ్రమంత్రులు, ఆంధ్ర శాసనసభ్యులు, శ్రీమతి ఇందిరాగాంధి చేసిన పంచసూత్ర ప్రణాళికలను, బలపరుస్తూ సంతకాలు చేయడం చాలా లోచనీయము.

4 వోట ఆంధ్రులకు జరిగిన అన్యాయమును, ఆరికట్టుటకు, ఆంధ్ర మంత్రులు ఆంధ్రశాసనసభ్యులు రాజీనామా చేసి ప్రత్యేక ఆంధ్రను కోరడం సబబు.

ఆంధ్రులపైన మనకు జరిగిన అన్యాయాన్ని భరించలేని స్థితిలో ఉంటూ, చేసు రాజీనామా చేయుటకు సర్వసిద్ధముగా ఉన్నామని, ఆంధ్రమంత్రులకు, ఆంధ్ర శాసన సభ్యులకు తెలుపుతున్నాను.

గుత్తి. డి. వెంకటరెడ్డి, ఎం.ఎల్.ఎ.

ముఖ్యమంత్రి పి.వి. కి అభివందన

అర్యా, మన ముఖ్యమంత్రి పి.వి.నరసింహారావుగారు తనకు నూతనముగా గలిగిన మనుమరాలికి విశాలాంధ్ర అని నామకరణ చేసి మ్రతికల రూపేణా బహుళ ప్రచారము గావించుకొన్నారు. వారి సమైక్య వాదానికి, ఆంధ్ర ప్రదేశ్ సుస్థిరతకు, విశాలభావాలకు నిదర్శనము. వారిని నిజముగా అభినందింపవలసినదే? వారికి పుత్రసంతతి, లేదని చెప్పుకొనుటకిదొక మార్గము మాత్రమే. వారు నిజముగా విశాలాంధ్ర శేయస్సునే ఆకాంక్షించినట్లయితే సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే పత్రికా దృష్టిలో మాటాడి వుండెడివారు. కాదు. ఆంధ్రప్రాంతములో దాదాపు యిరువది ఆయిదుమంది ప్రాణాలు పోతేనుల కాల్పులవల్ల. కోల్పోతే న్యాయవిచారణ జరుగుకుండా హైదరాబాదులోఎన్కౌంటర్ మాత్రము బ్రతుకుండిన వెంటనే న్యాయ విచారణకు పుత్రర్యులు జారీచేసినవారు. మన ముఖ్యమంత్రిగారి విశాలాంధ్ర భావనపై క్షత గుమైనట్లు? తన మనుమరాలికి ముఖ్యమంత్రిగారు చేసిన విశాలాంధ్ర నామకరణ ఒక్కదానికి తప్పనుండా పురోగామి పడుతుంది. ఆ దిశ్యసేగి పెద్దదైన తరువాత తాను పుట్టి పెరుగుచు విశాలాంధ్రరాష్ట్ర మొకటి వుండేదని తాను పుట్టిన వెంటనే అది రెండుముక్కలుగా చీలిపోయినదని చెప్పుకొనవచ్చును. మన ముఖ్యమంత్రి యింతటి విశిష్ట పాతియా ఆంధ్రులకు పూర్తిగా తెలుసును. యీ రోజు ఆంధ్రా హైకోర్టు వారు యివ్వన తీర్పు ప్రకారము ముల్కీ రూల్సు సికిందరాబాద్‌పట్టణములో వెల్లవు కాబటి ముఖ్యమంత్రిగారు యప్పటికైనా హైదరాబాదులో వున్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు సికింద్రాబాద్ తరలింతమని నిష్పక్షపాత వైఖరిని ప్రదర్శించెదరా?

లేఖలలో అంశాలు

(ముల్కీ నిబంధనలని గురించి సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పువల్ల ఏర్పడిన పరిస్థితులమీద పాఠకులు రాస్తున్న ఉత్తరాలన్నిటినీ యథాతథంగా వేయలేము. కనుక వీలయినన్ని లేఖలలోని ప్రధానాంశాలు ఈ కింద వేస్తున్నాము. —సం.)

* టి. ఆర్. మోహనరావు, ఏలూరు.

— పదహారు సంవత్సరాల సహజీవనంతో భావసమన్వయకృత ఏర్పడలేదు. సంతుష్టీకరణ (ఎడ్జస్ట్‌మెంట్) వలన ఏర్పడిన అనర్థాలను నేడు రాష్ట్రప్రజలు అనుభవిస్తున్నారు.

* యం. శ్రీనివాసాచార్యులు, సంగెగాను.

— ఈ మహోద్యమంలో సమిధలుగా విద్యార్థులు ఉత్తమ జీవితాలు వాడుకుంటున్నారు.

* కె. ఇ. పుల్లిశార్దూలరావు, గొందిపర్త.

— ముల్కీ పేరుతో సమ్మెచేస్తూ బస్సులను, లారీలను, రైళ్ళను పడగొట్టడం తప్పు.

* సుబర్న, రమణమ్మ, శాస్త్రి, బొబ్బిలి.

— మన మంత్రులు, సభ్యులు వెంటనే రాజీనామా ఇచ్చి, 'ప్రత్యేకాంధ్ర' ఉద్యమానికి నాయకత్వం వహించవలసినది. రాజీనామా ఇచ్చి, 'ప్రత్యేకాంధ్ర' ఉద్యమానికి నాయకత్వం వహించవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

* టి. లక్ష్మీనారాయణ, హైదరాబాదు.

— రాష్ట్ర విభజన లేదా సరతులు లేని ప్రత్యేకరాష్ట్రం ఏర్పడుటవలెనని కోరుచున్నాము.

* యర్రనపూడి పాయరంగారావు, ఏలూరు.

— ఆంధ్ర ఉత్తరకుమారులు (శాసన సభ్యులు, మంత్రులు) పదవీత్యాగం చేసి వీరాభిమన్యులుగా విజృంభిస్తారని తలుస్తాను.

* రుద్ర వల్లభుల, ఎదరాను.

— విడిపోవటం అంటే మనకుండే సరదా ఇంకెవరికీ లేదు.

ఆకాశవాణి

13 12. 1972 బుధవారం

హైదరాబాదు-ఏ

403.4 మీటర్లు

ఉ. 6-00 వందేమాతరం 6—04 మంగళధ్వని 7—15 రంగనాయకి రాజగోపాలన్: వీణ 8—20 కామాక్షి సుబ్రహ్మణ్యం 9-00 ప్రసార సమాప్తి.

మ. 12—05 కామాక్షి సుబ్రహ్మణ్యం 1—10 చిత్రసీమ 2—10 ప్రసార సమాప్తి.

సా. 5—30 విజయవాడవరకు 8.00 చిత్రసీమ 8—30 లలిత సంగీతం: పోగిరాల నరసింహమూర్తి 8—45 దేశం నూరింది సీరియల్ నాటక విభాగం 9—15 విజయవాడవరకు 10—30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ బి

217.4 మీటర్లు

ఉ. 6—30 వందేమాతరం 7.05 హిందూస్తానీ సంగీతం 7—30 ఫిల్మిగానే 8—10 కర్నాటక సంగీతం 8—25 చిత్రసీమ 9—00 ఫిల్మిగానే 9—30 ప్రసార సమాప్తి.

మ. 2—00 చందా హాస్పిటల్: సారంగి 2—20 ఫిల్మిగానే 2—50 చందా హాస్పిటల్: సారంగి 3—02 ప్రసార సమాప్తి.

సా. 5—30 హిందూస్తానీ సంగీతం 5—45 ఫిల్మిగానే 7—20 పల్లెపట్టు 9—30 చందా హాస్పిటల్: సారంగి, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ

ఉ. 5—55 వందేమాతరం 7—30 వీణ, వయొలిన్: విజయ విద్యాంసులు 9—04 ప్రసార సమాప్తి.

మ. 12—05 కొండపల్లి సీతారామయ్య 1—20 చిత్రతరంగిణి 2.10 చిత్రతరంగిణి 2—30 ప్రసార సమాప్తి.

సా. 5—30 కొండపల్లి సీతారామయ్య 6—20 లలిత సంగీతం: పి. అరుణామూర్తి 9—15 బలివేపల్లి రామకృష్ణశాస్త్రి అన్నవరపు రామస్వామి: వయొలిన్ దండమూడి రామమోహనరావు: మృదంగం 10—30 ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

ఉ. 5—55 వందేమాతరం 7—00 తమిళమనం: పి. ఎల్. సరస్వతీరాం 7.25 సంగీతమంజరి 7—45 సుశీలా అచ్యుతరామన్: గాత్రం 9—04 చిత్రగానం 9—30 ప్రసారసమాప్తి.

మ. 12—04 హెచ్. వై. నారాయణన్: గాత్రం 12—35 విరామ సంగీతం 12—50 మెల్లిపై: ఆర్. మయూరవలి 1—30 హెచ్. వై. నారాయణన్: గాత్రం 2—30 టి. ఇ. విజయలక్ష్మి: గాత్రం 3—04 ఎ. ముత్తయ్య: వీణ 3—30 ప్రసార సమాప్తి.

సా. 5—00 ప్రకటనలు 5—04 రాధా నారాయణన్ వయొలిన్ 6—45 చిత్రగానం 8—30 రాధా నారాయణన్: వయొలిన్ 9—15 ఇసై వెల్వం 9.45 హిందూస్తానీ సంగీతం జాగల్ బందీ: తబ్లా, జక్‌వాజ్, అమీర్ హుస్సేన్‌ఖాన్, మాధవ్ రావ్ అల్‌కల్‌కర్ 10—00 విరుంబి శేట్టపై 11—04 ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

ఉ. 5—55 వందేమాతరం 8—20 ప్రసార సమాప్తి.

మ. 12—50 మద్రాస్ ఎ వరె 1—30 ప్రసార సమాప్తి.

సా. 6—30 సీటిదొంగ నాటి 11—00 ప్రసార సమాప్తి.

గమనిక

శ్రీ సదాయాణ సుందర కాండను తాత్పర్య వ్యాఖ్యాన సహితంగా ధారావాహికంగా ప్రచురించడానికి నిశ్చయించాము. హనుమంతుడు లంకకు లంఘించిన పర్వదినమైన మార్గశిర శుద్ధ త్రయోదశి (18-12-72 సోమవారం) నుంచి ఈ శీర్షిక వెలువడగలదు.

వ్యాఖ్యాత: శ్రీ యామిజాల పద్మనాభస్వామిగారు. —సం

మా ఊరి సమస్యా

లక్ష్మీ సరస్వతులు

(10 రూ. బహుమతి పొందిన లేఖ)

సుమారు తొమ్మిదివేల జనాభా కల మా ఊళ్లో లక్ష్మీ సరస్వతులలో లక్ష్మీదేవిదే పయి చేయి. సరస్వతీదేవి పసన్నం కావాలంటే ఎండవా లకి ఓర్చి సుమారు 5 కి మీ. దూరం నడిచి వెళ్లాలి.

భల్లం తిరుపతిరాజు, నరసాపురంతాలూకా
కవిటం పోస్టు, ప. గో. జి.

వంతెన సమస్య

సుపర్గముఖి వంతెన ఇరుకుగాను నందున రోజూ వంతెనమీద వాహనాలకీ, మనుష్యులకి కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి.

జయంతి ఉమామహేశ్వర శర్మ, శ్రీకాళపాడు, కర్నూల్ వీధి.

రవాణా ఇబ్బందులు

పెండేకల్లు గ్రామానికి ఉత్తరాన సుమారు 13 కిలో మీటరు దూరంలో ఒక బాట ఉంది. ఈ బాటమీద వెళ్లే బస్సులో కాలీలు దొరకటం కష్టం. మా ఊరికి సుమారు మూడు కి. మీ. దూరంలో టెయిను ఉంది కాని, అదీ 2 గంటలకే దొరుకుతుంది.

కె. తిరిపేటరెడ్డి, తాడిపత్రి తాలూకా,
పెండేకల్లు గ్రామం, అనంతపురం జిల్లా.

157కి ఒకరే

ఒక్కడ 157 మంది పిల్లలు చదువుకుంటున్నారు. ఇంతమందికి కలిపి ఒక ఉపాధ్యాయుడా!

టి. గాంధీ, మదిర తాలూకా
వల్లాపురం గ్రామం, ఖమ్మం జిల్లా.
పాలడుగు పోస్టు

దినఫలం

12-12-1972 మంగళవారం
శ్రీ సం 1894 మార్గశిర మాసం 21
నూతన వ్యవహారాలకి

డిశంబరు 12 మంగళవారం—మధ్యాహ్నం గం.12—27వరకు తిథిమంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది.

13 బుధవారం—మధ్యాహ్నం 12.24 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. ఉదయం గం. 8—57 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

ఏయే రాశులకు

డిశంబరు 12 మంగళవారం—మధ్యాహ్నం గం. 12—27 వరకు తిథిమంచిదికాదు. తరువాత మంచిది. ఉదయం గం. 8—9 వరకు నక్షత్రం మంచిది. వ్యాఘాతయోగం మంచిదికాదు. తరువాత సామాన్యం. (మృత్యుయోగం మంచిదికాదు.)

13 బుధవారం—

ప్రత్యేకాంధ్రకోసం:

కాకినాడలో మహిళల ఊరేగింపు

కాకినాడ, డిసెంబరు 11 : కాకినాడ పట్టణ సమితి కార్యాచరణ సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో పట్టణంలో ఈ మధ్య మహిళల పూరేగింపు జరిగింది. ఆదేశాలు స్థానిక జి. టి. వి. ఉద్యోగులు కూడా పాల్గొని పూరేగింపు జరిపారు.

వీరు ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఏర్పడాలని కోరారు. ముఖ్యమంత్రి పక్షపాత వైఖరిని నిశితంగా విమర్శించారు. ప్రధాని పథకాన్ని తిరస్కరించారు.

జి. టి. వి. ఉద్యోగులు బాడ్జీలు ధరించి ప్రధాన వీధుల ద్వారా పూరేగింపు జరిపారు.

రాజీనామాకు పరుచూరు సమితి సభ్యుల సంసిద్ధత

చీరాల, డిసెంబరు 11 : బాపట్లకు దాపులోగల పర్చూరు పంచాయతీ సమితి సర్వ సభ్య సమావేశము శ్రీ దొప్పలపూడి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది.

ప్రధానమంత్రి పంచసూత్ర పథకాన్ని తీవ్రంగా విరసించి ప్రత్యేకాంధ్ర రాష్ట్ర నిర్మాణం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ విషయములో పంచాయతీ సమితి సర్పంచులు మొత్తము రాజీనామా యిచ్చుటకు సంసిద్ధముగా నున్నట్లు తీర్మానించారు.

ఆంధ్రలో జరుగుచున్న ప్రజా ఉద్యమాన్ని బలపరుస్తూ ఉద్యమంలో అసువులు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపము వెలిబుచ్చుతూ, వారికి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఉండిలో సి. వి. దిక్షిట్టబొమ్మను ఊరేగిస్తున్న దృశ్యం

ప్రధాని పంచసూత్ర పథకం ఫలితం

రూ. 20 కోట్లఖర్చుతో అభివృద్ధి పరచబడిన రాజధాని ఆసుపత్రులు తెలంగాణాకు దత్తం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 11 : ఆంధ్ర ఉద్యోగుల సంఘాల సంయుక్త మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ యు. వి. ఎస్. శాస్త్రి, కార్యదర్శి శ్రీ వై. ఎస్. ఎస్. మూర్తి నిన్న ఇక్కడ ఈ క్రింది పత్రికా ప్రకటన చేశారు.

"2.76 కోట్ల ప్రజలు వున్న ఆంధ్ర ప్రాంతంలో 1824 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, 1.58 కోట్ల ప్రజలు వున్న తెలంగాణా ప్రాంతంలో 1253 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు వున్నారు. ఆంధ్ర ప్రతి లక్ష మంది జనాభాకు ఆంధ్రలో 6.6 మంది వైద్యులు తెలంగాణాలో 7.8 మంది వైద్యులు వున్నారు.

ఉస్మానియా వైద్యకళాశాలలో పెక్కు శాఖల ప్రతిపత్తిని పెంచారు. కాగా విశాఖలోని వైద్య కళాశాలలో అప్‌గ్రేడ్ చేయబడిన ఫాదోలజీశాఖ స్థాయిని ఖర్చు భరించలేమనే మిషతో తగ్గించారు.

"రాజధాని నగరంలో వైద్య ఆరోగ్య శాఖ డైరక్టరేట్‌తోపాటు క్యాన్సర్ ఆసుపత్రి, ప్రివెంటివ్ మెడిసిన్ సంస్థ, దంతవైద్య కళాశాల, రసాయన పరిశోధన కార్యాలయం నర్సుల కళాశాల, మెడికల్ స్టోర్సు టోరింగ్ నేత్ర వైద్య కళాశాల మాత్రమే ఉమ్మడి సంస్థలుగా వున్నాయి. కేంద్రం సహాయంతో ప్రారంభించబడిన చిత్తరంజన్ దాస్ స్మారక సంచార ఆసుపత్రి తెలంగాణా గ్రామీణ ప్రాంతాల అవసరాలకు మాత్రమే ఉపయోగపడుతున్నది. ఆంధ్ర ప్రాంతానికి అలాంటి సౌకర్యాన్ని దేవినీ కల్గించలేదు. 1971—72 లో కేంద్రం సహాయంతో 2 లక్షల రూపాయలను ఆంధ్రకోసం ఖర్చుబెట్టగా తెలంగాణాకోసం నాలుగున్నర లక్షల రూపాయలను వెచ్చించారు. 1972—73 లో మూడు లక్షల రూపాయలను ఆంధ్రలోను అయిదు లక్షల రూపాయలు తెలంగాణాలోను ఖర్చు బెట్టనున్నారు. ఎస్. డి. నేత్ర వైద్య శాలకు పరికరాలను కొనుగోలు చేయడం కోసం ఆంధ్రప్రదేశ్ నిధులనుంచి ఇంతవరకు 91 లక్షల రూపాయలను ఖర్చు బెట్టారు. నీలోఫర్ ఆసుపత్రికి ప్రపంచ ఆరోగ్య సంస్థ కోటి రూపాయల సహాయం చేసింది. నగరంలోనిఆసుపత్రులఅభివృద్ధికోసం ఇంతవరకు 20 కోట్ల రూపాయలను ఖర్చుబెట్టారు.

తెలంగాణా ప్రాంతంలోపనిచేస్తున్న 279 మంది ఆంధ్రా సివిల్ అసిస్టెంట్ సర్జన్లలో 139మంది రాజధానిలోనే పనిచేస్తున్నారు. నగరంలో తెలంగాణా సివిల్‌అసిస్టెంట్‌సర్జన్లు 416 మంది వున్నారు. పరిస్థితి ఇట్లా వుంటే నగరంలోని ఆసుపత్రిలన్ని కూడా ప్రధాని పథకం ప్రకారం స్థానిక సంస్థలు గానే పరిగణించబడతాయి. వీటిలో ముల్కీ సివిల్ అసిస్టెంట్ సర్జన్లు మాత్రమే నియమించడానికి వీలు వుంటుంది.

"తమకు జరుగుతున్న అన్యాయాలను నివారించడానికి ఉభయ ప్రాంతాలకు చెందిన ఉమ్మడి సంఘం పోరాడలేదు కాబట్టిఆంధ్ర సివిల్ అసిస్టెంట్ సర్జన్ల ఆంధ్రప్రదేశ్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సంఘంనుంచి వేరు పడివేరే సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. వైద్య శాఖలో రెండు రకాల గెజిటెడ్ ఉద్యోగులు మాత్రమేవున్నందువల్ల ఇందులో మొదటిది అయిన సివిల్ అసిస్టెంట్ సర్జన ఉద్యోగాలు, 90 శాతం మేరకు వున్నందువల్ల వైద్య సిబ్బందిని ముల్కీ నిబంధనల నుంచి మినహాయించాలని ఇటీవల గుంటూరులో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రాంతం సివిల్ సర్జన్లు, అసిస్టెంట్ సర్జన్లు తీర్మానించారు.

ఆంధ్ర సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సంఘం సమర్పించిన వినతి పత్రం ఆధారంగా పై పత్రికా ప్రకటన వెలువడింది.

—:o:—

సమ్మెలో పాల్గొనుటకు డ్రాఫ్ట్స్‌మెన్ సంఘ నిర్ణయం

విజయవాడ, డిసెంబరు 10 : ఆంధ్ర ప్రదేశ్ డ్రాఫ్ట్స్‌మెన్ అసోసియేషన్ కార్యవర్గం నిన్న విజయవాడలో సమావేశమై ముల్కీ నిబంధనలపై ప్రధానమంత్రి ప్రకటించిన పంచసూత్ర పథకమును గూర్చి కూలంకషముగా చర్చించి, ప్రస్తుతం ఆంధ్రరాష్ట్ర ఉద్యోగులు జరుపుతున్న సమ్మెలో ఈ సంఘపు సభ్యులు కూడా పాల్గొనవలసిందిగా నిర్ణయించడమైనది.

గుంటూరులో విద్యార్థి కార్యాచరణ కమిటీ ఆధ్వర్యాన రిలే నిరాహార దీక్ష చేసిన విద్యార్థినులు ఎ. శోభ, తల్లా రాజ్యలక్ష్మి, ఐ. రూప, తల్లా శ్రీలక్ష్మి, ఎస్. సరస్వతి ప్రసన్న, ఎస్. శోభారాణి

కేంద్ర కార్యాచరణ మండలి ఏర్పాటు

(1వ పేజీ తరువాయి)

భుజంగరావు, శ్రీ హెచ్. ఆర్. శాయోజీరావు ప్రభృతులున్నారు. వీరు గాక వాణిజ్యమండలి ప్రతినిధులు, ఇతరులు ఇంకా వున్నారు. వారు గాక మరికొన్ని పేర్లతో కన్వీనర్ జాబితా పత్రికా ప్రకటనలో తెలుపుతారు.

విద్యార్థి ప్రతినిధులనుంచి తాము ఎన్నుకొన్నపేర్లను ప్రకటిస్తామని శ్రీ వి. టి. ఎం. ప్రసాద్ (విద్యార్థి నాయకుడు) ప్రకటించిన తరిమెల సభ సాయంకాలానికి వాయిదా పడ్డది.

నేటి ఉదయం సభకు శ్రీ వెన్నేటి అధ్యక్షత వహిస్తూ, ఉద్యమమార్గం శాంతి యుతమార్గం కావాలి. లక్ష్యశుద్ధితో అది ఉధృతం చేయబడాలి అని, పక్షులంతా ఆ విధంగా సూచనలు చేయాలి అని విజ్ఞప్తి చేశారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు

శ్రీ వసంత నాగేశ్వరరావు (కాంగ్రెసు ఎం. ఎల్. సి.) తనను, మరి 5 గురు సహచరులను ఇటీవల కాంగ్రెసు శాసనసభ పార్టీలో 'నోరు నొక్కటానికి' శ్వేతపత్రం సమర్పించకుండా తీటంకపరచటానికి జరిగిన ప్రయత్నాలను వివరించుతూ, ఇదాళ మన అందరి లక్ష్యం ఒకటే. నిన్నటి రాజీనామా వేసిన వేను నియోజక వర్గంలో 10 గ్రామాల పర్యటన కారణంగా రాలేకపోయినాను అని పేర్కొన్నారు.

రాజీనామాల విషయం

కాంగ్రెసు ఎం. ఎల్. సి. పదవికి రాజీనామా చేయాలన్న నిర్ణయాన్ని ప్రస్తావించి శ్రీ వసంత నాగేశ్వరరావు "అట్లా చేసి, పిరికి పందలాగ చేతకానివాడిలాగ ఇంట్లో కూర్చోవలసుకోలేదు మేము. లోపల వుండే సంఘటితత్వాన్ని శ్రీ పి. వి. నరసింహారావును (గడ్డి దింపుతాము" అని హర్షధ్వానాలమధ్య ప్రకటించారు. జిల్లాకు నలుగురు ఎం. ఎల్. సి. లు కూడా పోలేక హైదరాబాద్ 184 సంతకాలు ఎట్లా సేకరించారు? అని ఆయన ప్రశ్నించారు. మంత్రులుసమీప పి. వి. అనుయాయులైన ఎం. ఎల్. సి. ల మీద భరోసాలేదు. పుర్యవసంలో ముంచుతారు జాగ్రత్త అని ప్రకటించారు.

నేటి ఉదయం పక్షంలో విద్యార్థులు ప్రముఖంగా పాల్గొన్నారు. గ్రామాలలోకి పోయి ఈ ఉద్యమం విస్తరించవలసి కృషి చేయాలి. ఆంధ్రరాష్ట్రంలోనేది మనం ప్రకటించుకొన్నాం. దీన్నిగుర్తింపచేయాలి. మ్యునిసిపల్ కార్యాలయాలు పనిపాటలు సహా అన్ని ప్రభుత్వ కార్యాలయాల పనిపాటలు శాంతియుతంగా స్థంభింపజేయాలి అని పలువురు యువకులు సూచించారు.

ఎం. ఎల్. ఏ. ల బలం

సభలకు కాంగ్రెసు సహా అన్ని పార్టీల ఎం. ఎల్. ఏ. లు, ఎం. ఎల్. సి. లు, ఎం. పీలు 25 మంది దాకా రావటమే గాక ఎల్లవరం ఎం. ఎల్. ఏ. శ్రీ డి. రత్నాబాయి (కాంగ్రెసు) బూరుగుపూడి ఎం. ఎల్. ఏ. కె. రామారావు (కాంగ్రెసు) లు తమ మద్దతు కేంద్ర కార్యాచరణ మండలికి వుంటుందని లిఖితపూర్వకంగా పంపారు.

పాలపెట్టిపాడు, లింగపర్తి సర్పంచ్‌లు పంచాయతీ సభ్యులు సభాముఖంగా రాజీనామాలు ప్రకటించారు.

నాగార్జునసాగర్

ఆంధ్రులు శ్రమించి కట్టిన ఆంధ్ర ప్రాజెక్టు నాగార్జునసాగర్‌ను, భద్రాచలం టి. బ్రిడ్జ్‌ను, ఇప్పుడు ఆందోళనకారులు ప్రకటించిన ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలని సాగర్ ప్రతినిధి శ్రీ బాలకోటయ్య కోరగా స్థానిక విద్యార్థి నాయకుడు శ్రీ పి. వి. ఎల్. నరసింహారావు వారాలు పాటు ఉద్యమానికి పునాదులు వేయమని కార్యాచరణ మండలి నాయకులు సహా అందరికీ విజ్ఞప్తి చేశారు.

నర్సాపురం ప్రతినిధి శ్రీ నెమాలపల్లి రాజారావు, అవసరమైతే పేరే రేపిటోను, సత్యాగ్రహాన్ని అసెంబ్లీని నిర్వాసు చేయాలి అని పేర్కొన్నారు. రాష్ట్ర హిందూమజ్దూర్ సంఘ కార్యదర్శి శ్రీ నిమ్మగడ్డ వెంకటరావు ఇది పోరాటం భూస్వాములు మేధావులు ఉద్యమించారు, గ్రామీణ కర్షక కార్మికులదన్న విషయం త్యాగోజీ రుజువు కాలేదు అన్నారు. శ్రీ వసంత సూర్యనారాయణరావు కవులకు కళాకారులకు ప్రజా చైతన్యంకోసం వ్రాయమని విజ్ఞప్తి చేశారు. శ్రీ కె. రామభద్రరాజు (అమలాపురం) ఎం. వి. చౌధురి, (నరసరావుపేట) శ్రీ నిమ్మ జహణ్యం (విజయవాడ) శ్రీ రామచంద్రరాజు (కాకినాడ) తొలుత ప్రసంగించిన వారిలో వున్నారు.

నెల్లూరులో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న విద్యార్థులు



[illegible] పెద్దాపురంలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోరుతూ రిలే నిరాహార దీక్షలు చేసిన మహారాణి కాలేజీ, బాలికల హైస్కూలు, శ్రీ సుబ్బరాజు వీరరాజు హైస్కూలు విద్యార్థులు.

మిగిలిన ఆంధ్ర మంత్రుల రాజీనామా: పలువర్గాల విజ్ఞప్తి

కర్నూలు, డిసెంబర్ 11 : కర్నూలు జిల్లా ఎన్. జి. ఓ. ల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ బాబయ్య అధ్యక్షతన నిన్న యిక్కడ ఎన్. జి. ఓ. ల హోంలో బహిరంగ సభ జరిగింది. తెలంగాణాలో నివసిస్తున్న ఆంధ్రులకు ప్రభుత్వం సరయిన రక్షణ కలుగజేయాలని, ప్రస్తుత సమస్యను ప్రజాస్వామ్యబద్ధంగా పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని ఆయన తమ అధ్యక్షోపన్యాసంలో కోరారు.

జిల్లా పరిషత్ సభ్యురాలు శ్రీమతి పి. వసుంధరాదేవి ప్రసంగిస్తూ, ముల్కీ నిబంధనలను, తెలంగాణా ప్రాంతీయ సంఘాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన మిగిలిన ఆరుగురు మంత్రులు కూడా రాజీనామా యివ్వాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు ముందుకు వచ్చి ఉద్యమంలో శక్తివంతమైన పాత్ర నిర్వహించాలని ఆమె చెప్పారు.

జిల్లా వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ మువుల్ల ఖాంజీ, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీ టి. జి. ఎల్లయ్య, హుండీవర్తకుల సంఘం అధ్యక్షులు శ్రీ ఇల్లూరి ఎల్లయ్య, ప్రముఖ కాంగ్రెస్‌వాది శ్రీ కాసుల చినతిమ్మయ్య, నాల్గవతరగతి ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ వెంకటేశ్వర్లు ప్రసంగించారు. సంయుక్త కార్యదర్శి శ్రీ గోపాలరావు వందన సమర్పణ చేశారు.

ఆంధ్రులకు నష్టం లేనివిధంగా ప్రధాని పథకంలో మార్పు

చేబ్రోలు హనుమయ్య ప్రభృతుల విజ్ఞప్తి

గుంటూరు, డిసెంబరు 11 : ముల్కీ సమస్యపై ప్రధానమంత్రి తమ నిర్ణయాన్ని ఆంధ్ర ప్రాంతం ప్రజలకు నష్టం కలుగని విధంగా మార్చుకోవాలని గుంటూరు మున్సిపల్ చైర్మన్ పదవికి రాజీనామా చేసిన శ్రీ చేబ్రోలు హనుమయ్య, రాజీనామా చేసిన మరొక 20 మంది కౌన్సిలర్లు ఒక ప్రకటనలో అర్థించారు.

వీరందరూ తమ రాజీనామా పత్రాలను కమిషనర్‌కు సమర్పించారు.

శ్రీ హనుమయ్య ప్రభృతుల ప్రకటనలో ఇలా ఉన్నది :

ప్రధాని పంచసూత్ర పథకం ఆంధ్రదేశములో ఎక్కువ మంది ప్రజలందరకు విపరీతమైన నష్టముగా భావించుచున్నారు. మేము మా పార్టీ, గుంటూరు పట్టణములో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానుల సమావేశము జరిపి వారి అభిప్రాయము అడుగగా ముక్త కంటముగా ఒకరు తప్ప అందరూ చైర్మన్, కౌన్సిల్ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వవలసినదని సలహా ఇచ్చినారు. గుంటూరు పట్టణ పరిస్థితులలో ఎక్కువమంది ప్రజలు ప్రత్యేకాంధ్ర వైపున మొగ్గియున్నారు. మేము మాత్రం కాంగ్రెస్‌లోనే ఉండి పని చేయదలచుకున్నాము. ఆంధ్ర ప్రాంతమునకు నష్టము లేనటువంటి విశాలాంధ్రకోరకు ప్రయత్నము చేయగలము. ప్రధాన మంత్రి ఆంధ్ర ప్రాంతమునకు నష్టము గలగకుండా తమ తీర్పును మార్చనివెడల ఆంధ్రదేశములో కాంగ్రెస్ అంతర్దానమవునదే అభిప్రాయముతో ఈ నిర్ణయమునకు వచ్చినాము. ఆంధ్ర ప్రజానీకము అభ్యుదయము పాటించి ఆంధ్ర పార్లమెంటరీ సభ్యులు వ్యక్తముచేసిన ఆందోళన అనుగుణముగా సమర్పించిన వినతి పత్రాన్ని మేము పూర్తిగా బలపరచుచున్నాము. సమైక్యభావమునకు అవరోధము కల్గించు అంశములను ఇప్పటికైనా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి లొంగించి, ఇరు ప్రాంతముల ప్రజలకు సమమైన న్యాయమును చేకూర్చవలసినదిగా కోరుచున్నాము. గుంటూరు పట్టణ ప్రజలకు వారి అభిమతానుసారముగా ఆంధ్రులకు న్యాయము చేకూర్చు కృషిలో మేము పూర్తిగా సహకరించగలము.

బ్యాంకు ఆఫ్ ఇండియా

హెడ్ ఆఫీసు : బొంబాయి

సంతోషపూర్వకముగా తెలియజేయునదేమనగా మా

'నూతక్కి' బ్రాంచి

(గుంటూరు జిల్లాలో బదవ బ్రాంచి)

నేడు 12-12-1972న

ప్రారంభం చేయుచున్నాము.

జె. ఎన్. సక్సేనా,

చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

FOOD CORPORATION OF INDIA

టెండరు నోటీసు నెం F—2 (5—A)/72— L. I.

మద్రాసు పోర్టరుసుండి మద్రాసు నగరమునందును మరియు చుట్టుప్రక్కల దాదాపు 15 కిలోమీటర్లకు లోబడిన పరిధి నందుగల గిడ్డంగులకు ఆహారధాన్యములు అండ్ ఫెర్టిలైజర్లు వగైరాలను రెండు ఏండ్లకాలమువరకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారిచే తీర్మానింపబడు తేదీనుండి రవాణా చేయుటకై కంట్రాక్టరును నియమించుటకుగాను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తరపున జాయింటు మేనేజరు, పోర్టు ఆపరేషన్స్, మద్రాసు వారిచే నిర్ణీత ఫారములో సీలువేసిన టెండర్లు దాఖలు చేయగోరబడుచున్నవి. ఈ కాంట్రాక్టు యొక్క ఎస్టిమేటు విలువ రు. 2 లక్షలు (రెండు లక్షల రూపాయలు).

కాంట్రాక్టు యొక్క షరతులు మరియు నిబంధనలు గల టెండరు ఫారములు పొందగోరువారు వానిని జాయింటు మేనేజరు, (పోర్టుఆపరేషన్స్) ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎస్ప్లనేడ్ రోడ్, మద్రాసు—1 వారినుండి సెట్టు ఒకటికి రు. 15 (రూపాయలు పదునైదు మాత్రము) రాయితీ లేక మనియార్డరుగా (తిరుగు జమరాదు) చెల్లించిపొందవచ్చును. సక్రమముగా భర్తీచేసిన టెండర్లతో ఎర్నెస్టు సొమ్ము క్రింద రు. 2000 (రూపాయలు రెండు వేలు మాత్రం) చెల్లించవలెను. ఈసొమ్ము డిమాండ్ డ్రాఫ్టు/డిపాజిట్—ఎల్—కాల్ రసీదు రూపములో జాయింటుమేనేజరు (పోర్టుఆపరేషన్స్)ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మద్రాసువారికి స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియా లేక యే ఇతర షెడ్యూల్డుబ్యాంకునందుగాని చెల్లించబడుట్లు తీసి పంపవలెను. సదరు టెండరు ఫారములు వగైరాలు జాయింటు మేనేజరు, పోర్టు ఆపరేషన్స్ వారికి తేది 27—12—1972 మధ్యాహ్నం 12 గంటలలోగా లేక అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను. టెండర్లు అదే దినము సాయంకాలం 3 గంటలకు తెరువబడును.

25 1947-1972

ఇప్పుడు గమ్యస్థానము ఆర్థిక స్వాతంత్ర్యము

స్వాతంత్ర్యము సిద్ధించి ఇరవైఅయిదు సంవత్సరాలు గడిచిపోయినై. ఇప్పుడు మనం ఆర్థిక స్వాతంత్ర్యము చూరగొనాలి. సంపూర్ణమైన ఆర్థిక స్వాతంత్ర్యానికి కంకణం కట్టుకోవాలి ■ ఉత్తేజకర ఆర్థిక స్వాతంత్ర్యపు పతాకం ప్రతిష్ఠించి అందరమూ అంజలిఘటించాలి. స్వదేశీ విధానం పునరుద్ధరించి అదొక ఆదర్శమూ లేక నినాదమూ మాత్రమే కాకుండా జీవితంలో భాగంగా చేసుకుని, విస్తరింప చేయాలి. మన అవసరాలలో సంపూర్ణ స్వశక్తి విధానమనే జాతీయ పోరాటానికి చేయూత నియ్యాలి ■ బహిరంగంగా లేక భారతీయ ముసుగు వేసుకునీ ఏ రూపంలోనైనా, ఏ రంగంలోనైనా వుండే విదేశ కంపెనీల, ఇతర స్వార్థ పెట్టుబడి సంస్థల ఆర్థిక ఆధిపత్యం వల్ల మన రాజకీయ స్వాతంత్ర్యం క్రమంగా క్షీణించిపోయే అవకాశం వుంది. రాజకీయ స్వాతంత్ర్యం ఆర్థిక స్వాతంత్ర్యముతో పటిష్ఠమయినప్పుడే ప్రపంచంలో మన జాతీయ గౌరవం సుస్థిరమయి, పెంపొందుతుంది ■ గోల్డెన్ టొబాకో వారు బలీయమైన గుత్త విదేశ సిగరెట్ పరిశ్రమ ఆధిపత్యాన్ని నిర్విరామంగా ఎదుర్కొంటూ, పోరాడుతూ సిగరెట్ పరిశ్రమలో స్వశక్తి విధానోద్యమానికి యథాశక్తి కృషి చేస్తూవస్తున్నారు

గోల్డెన్ టొబాకో కంపెనీ లిమిటెడ్

టొబాకో హౌస్, విల్లిపార్లే, బొంబాయి-56



పూర్తిగా భారతీయమైనది

● యాజమాన్యం ● అజమాయిషీ ● నిర్వహణ ● సాంకేతిక నైపుణ్యం

GT (SP)-23 Tel

తూర్పుగోదావరిజిల్లా టీచర్సు గిల్డ్ కార్యదర్శి రాజీనామా

ముల్కీ సమస్య పట్ల రాష్ట్ర సంఘ కార్యదర్శి వైఖరికి నిరసనగా

("స్వదేశీయ విలేఖరి")

అమలాపురం, డిశంబరు 11 : ముల్కీ నిబంధనల పట్ల ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘ కార్యదర్శి శ్రీ పి. శ్రీరాములు వైఖరికి నిరసనగా తూర్పు గోదావరి జిల్లా టీచర్స్ గిల్డ్ కార్యదర్శి శ్రీ వి. వెంకటరావు తమ కార్యదర్శి పదవికి రాజీనామా ఇచ్చారు. ఈ ఆందోళన అన్ని వర్గాల వారికి సంబంధించిందని పేర్కొన్నారు.

స్థానిక ఎల్. జి. పి. ఉద్యోగులు శ్రీ వి. సూర్యనారాయణమూర్తి నాయకత్వాన పూర్తి గైరు జరిపి, సిరతులు రేపి సమగ్ర రాష్ట్రం లేదా ప్రత్యేకాంధ్ర ఏర్పాటుచేయాలని కోరారు.

ఆనంతరం సుమారు 25 మంది ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

పెద్దాపురం

తూర్పు గోదావరిజిల్లా టీచర్ పార్టీ కార్యదర్శి శ్రీ ఎ. పాండురంగస్వామి నిన్న ఒక ప్రకటన చేస్తూ ప్రత్యేకాంధ్రకు పోరాటం జరుపుతున్న ఆంధ్ర గ్రామీణ ప్రజా సమితి, ఆంధ్ర సేవ సంస్థలు ఆంధ్ర ప్రజా పరిషత్‌లు విలీనం కావాలని విజ్ఞప్తి చేశారు.

మార్టేరు

ఆలమూరు, తణుకు తాలూకాలలో ఆంధ్ర బంద్ జయప్రదంగా జరిగింది. వ్యాపార సంస్థలను, కార్యాలయాలను అన్నిటినీ మూసి వేశారు.

విధులలో పెద్ద పూరేగింపు జరిగింది. శ్రీ పి. వి. సీతారామరాజు ఆంధ్ర పతాకను ఎగురవేశారు. శ్రీ నై. వి. కృష్ణమూర్తి, బాబ్జీ హాజరైనారు. రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి.

మార్టేరు, పెనుగొండ, పోడూరులలో డాక్టర్లు, ఉపాధ్యాయులు, అధికారులు, వర్తకులు, రైతులు పూరేగింపులలో పాల్గొన్నారు.

గణపవరం

ఆదేడుకలిగొల్లులో ఆంధ్ర పతాకను ఎగురవేశారు. వివిధ వర్గాలవారు పూరేగింపు జరిపారు. సర్పంచ్, సభ్యులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

కౌతవరంలో 80 మంది కాంగ్రెస్‌కు రాజీనామా

గుడివాడ : కాంగ్రెసు ప్రభుత్వం పోలీసులచే జరిపించు దిరాతక చర్యలకు నిరసనగా గుడివాడ తాలూకా కౌతవరం గ్రామ సర్పంచ్ శ్రీ బొబ్బా వెంకటేశ్వరరావు, గ్రామంలోని సుమారు 80 మంది కాంగ్రెస్ కార్యకర్తలందరు కాంగ్రెసు సభ్యత్వాలకు రాజీనామా చేశారు. దీనివలన ఆ గ్రామాలలో కాంగ్రెసు సభ్యత్వం ఉన్నవారు ఎవరూ లేరని తెలియజేశారు.

స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ బొబ్బా వీరభద్రయ్య అధ్యక్షతను జరిగిన ఈ సమావేశంలో శ్రీ టి. నాగేశ్వరరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

తణుకులో ఉద్యోగుల సమ్మె

తణుకు, డిశంబరు 11 : తణుకులో మొన్న ఉద్యోగుల సమ్మె జరిగింది. రాష్ట్ర కేంద్ర కార్యాలయాలు, బ్యాంకులు మొదలైనవి పనిచెయ్యలేదు. విద్యార్థులు ప్రత్యేక బస్సుల్లో మెయిన్ రోడ్ పైన, చుట్టుపట్ల గ్రామాలలోనికి తిరుగుతూ ఆందోళన సాగిస్తూ, నినాదాలు చేశారు. తణుకులో శ్రీ ఇంద్రయ్య ఆర్ట్సు కళాశాల వద్ద విద్యార్థులు రిలేనిరాహారదీక్ష సాగిస్తున్నారు.

పెరవలి పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు, మాజీ ఏం. ఎల్. ఏ. శ్రీ చిట్టూరి సుబ్బారావు చౌదరి, ప్రముఖ న్యాయవాది శ్రీ వాడ్లాని విశ్వేశ్వరరావు, విద్యార్థి నాయకుడు శ్రీ ఏ. వి. వి. సత్యనారాయణతో, శ్రీ వి. వి. ఎస్. శర్మ కన్వీనరుగా పలువురు పుర ప్రముఖులతో ఒక కార్యాచరణ సమితిని ఎన్నుకున్నారు. శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు కోశాధికారిగా పనిచేస్తారు.

వేల్పూరులో పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ ఆరుపల్లి వెంకటరత్నం అధ్యక్షతన పెద్ద బహిరంగ సభ జరిగింది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కావాలని కోరుతూ శ్రీయుతులు చిట్టూరి సుబ్బారావుచౌదరి, (మాజీ ఎం. ఎల్. ఏ.), మందడపు కామేశ్వరరావు, రామారావు, పెనుమర్తి వసంతరాయుడు, వి. వి. ఎస్. శర ప్రభృతులు ప్రసంగించారు. (స్వ.వి.)

మండపేట

మండపేట, డిశంబరు 11: మండపేటలో నిన్న బంద్ జయప్రదంగా సాగింది. అన్ని కార్యాలయాలు కూడా పని చేయలేదు. పంచాయితీ అధ్యక్షులు ప్రత్యేక ఆంధ్ర పతాకం ఎగుర వేశారు.

ఆకివీడు సర్పంచ్, సభ్యుల రాజీనామా

ఆకివీడు, డిశంబరు 11:ఆకివీడులో మొన్న బంద్ విజయవంతంగా జరిగినది. మొన్న ఉదయం 9 గంటలకు శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద స్వాతంత్ర్య సమర యోధులు శ్రీ మోటుపల్లి నారాయణమూర్తి ఆంధ్ర పతాకాన్ని ఆవిష్కరించారు. తదనంతరం, విద్యార్థినీ, విద్యార్థులు, వ్యాపారస్తులు, డాక్టర్లు, న్యాయవాదులు అధికసంఖ్యలో పూరేగింపులో పాల్గొన్నారు. ఆకివీడు పంచాయితీ సమితి బి. డి. ఒ. శ్రీ పి. వి. నరసింహారావును స్థానిక విద్యార్థులు క్లాసులో నుండి దింపించి పూరేగింపు వెంబడి నడిపించారు.

సాయంత్రం జరిగిన బహిరంగసభకు ఆకివీడు సమితి అధ్యక్షులు శ్రీ పి. వి. ఎల్. తిమ్మరాజు అధ్యక్షత వహించారు. భీమవరం డి. ఎన్. ఆర్. కాలేజి తెలుగు లెక్చరర్ శ్రీ పి. వెంకట్రావు, శ్రీ లాడిమళ్ల జగన్నాధరావు, శ్రీ జూపూడి కృష్ణ, శ్రీ పులపరి వెంకటసుబ్బారావు, శ్రీ మోటుపల్లి సత్యం, శ్రీ పి. లక్ష్మీనరసింహారెడ్డి, శ్రీ కె. గణపతిరావు ప్రత్యేక ఆంధ్ర కావాలని కోరుతూ ప్రసంగించారు. విద్యార్థి నాయకులు శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

ఆకివీడు పంచాయితీ సర్పంచ్ శ్రీ వీరపల్లి రామకృష్ణారావు, పంచాయితీ సభ్యులు శ్రీయుతి కిమిడి సావిత్రమ్మలో సహా మొత్తం 15 మంది సభ్యులు, తమ సభ్యత్వములకు రాజీనామా చేశారు. అన్ని రకాల ఉద్యోగులు, విద్యార్థులు చేయుచున్న సమ్మె ఉధృత రూపం దాల్చిన సందర్భంగా, భీమవరం మేజిస్ట్రేట్ ఉత్తర్వుల ననుసరించి, మొన్న అర్ధరాత్రి నుంచి 15 రోజుల వరకు ఆకివీడు పట్టణంలో 144వ సెక్షన్ అమలుపరిచారు. (స్వ. వి.)

రామచంద్రపురంలో విద్యార్థుల, యువజనుల సభ నిర్ణయం

కాకినాడ, డిశంబరు 11 : రామచంద్రపురం జూనియర్ కాలేజి హాస్టల్లో 6వ తేదీ సాయంకాలం జిల్లా స్థాయిలో విద్యార్థులు, యువజనుల, రాజకీయ నాయకుల సమావేశం జరిగింది. శ్రీ ఎస్. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. సుమారు 100 మంది ప్రతినిధులు వచ్చారు.

శ్రీ శ్రీనివాసులురెడ్డి, శ్రీ సి. వి. కె. రావు, శ్రీ జ. గంగాధరరెడ్డి ఉద్యమాన్ని జయప్రదం చేయవలసిందిగా విద్యార్థులను కోరారు. పలువురు ఎం. ఎల్. ఏ. లు, ఎం. ఎల్. సి. లు, సమితి అధ్యక్షులు తాము రాలేక పోయినందుకు చింతిస్తూ ఈ సభ నిర్ణయాలకు కట్టుబడి ఉంటామని తెలిపారు.

విద్యార్థులు, యువజనులు, రాజకీయ నాయకులు శ్రీ సుబ్బరాజు(ఎం. ఎల్. సి.)ను ఈ జిల్లా ఉద్యమానికి నాయకత్వం వహించి ముందుకు నడిపించవలసినదిగా ఏకగ్రీవముగా నిర్ణయించారు.

శ్రీయుతులు ఎం. హరనాథరెడ్డి, సుబ్బరాజు, చెంచలరావు, సుధాకర్, వి. సత్యనారాయణ (కోరుపల్లి విద్యార్థి) షణ్ముఖనాయుడు (రాజమండ్రి విద్యార్థి) ప్రసంగించారు.

విద్యార్థుల పిలుపు విని రాజీనామా చేసిన రాజమండ్రి మునిసిపల్ చేర్మెన్‌గారికి, తదితర కౌన్సిలర్లకు తమ అభినందనలు తెలియజేస్తూ సభవారు తీర్మానించారు.

నర్సారావుపేట

నర్సారావుపేట, డిశంబరు 11: గుంటూరు జిల్లా నర్సారావుపేటలో 5వ తేదీన పూర్తి బంద్ జరిగింది. విద్యార్థులు నిరాహార దీక్షలు సాగిస్తున్నారు. గడియారం స్తంభం వద్ద ఆంధ్ర పతాకం ఆవిష్కరించారు.

నర్సారావుపేట సమితి అధ్యక్షులు శ్రీ కె. వెంకటేశ్వరరెడ్డి ప్రభుత్వులను నిన్న నిర్బంధంలోకి తీసుకుని తదుపరి విడుదల చేశారు.

—:—

26 నుంచి 29 వరకు కలకత్తాలో కాంగ్రెస్ మహాసభ

న్యూఢిల్లీ, డిశంబరు 11: భారత జాతీయ కాంగ్రెసు మహాసభ అనుకున్న ప్రకారం డిశంబరు 26 నుంచి 29 వరకు కలకత్తాలో జరుగుతుందని ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సంజీవరెడ్డి యాదవ్ (హైదరాబాదు), కాంగ్రెసు అధ్యక్షులిలోను, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రేలోను సంప్రతించిన అనంతరం ఒకటవ ప్రకటించారు.



రాజమండ్రిలో 9వ తేదీన డాక్టర్లు, నర్సులు, లాయర్లు, స్టీడర్లు, గుమాస్తాలు, ఎన్. జి. వోల ఊరేగింపు.



మండపేటలో ముల్కీ వ్యతిరేక ఊరేగింపు.

కాకినాడ రంగరాయకళాశాల ప్రభుత్వజనరల్ ఆస్పత్రి సిబ్బంది యూనిఫాం వైద్యులతో సహా ఊరేగింపు జరిపిన సందర్భముగా నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొనుచున్న దృశ్యం

జంటనగరాలలో ఆంధ్ర గెజెటెడ్ ఆఫీసర్లు

12వ తేదీలకు గైరుహాజరు కావాలని పిలుపు

విజయవాడ, డిసెంబరు 11 : ఆంధ్ర గెజెటెడ్ ఆఫీసర్ల సంఘం విస్తృత కార్యవర్గ సమావేశం నేడిక్కడ జరిగింది. రాష్ట్రంలో ఆంధ్రులకు, ఆంధ్ర ఉద్యోగులకు జరిగే అన్యాయాల ప్రతిఘటనకు జరిగే ఉద్యమానికి తమ పూర్తి సంఘీభావాన్ని పద్దతుము ఈ సమావేశంలో ప్రకటించారు.

పంచసూత్ర పథకానికి నిరసన తెల్పుటకు జరిగే పోరాటానికి గెజెటెడ్ ఆఫీసర్ల మద్దతుకు చిహ్నంగా జంటనగరాలలోని అన్ని శాఖలలో అన్ని శ్రేణులకు చెందిన ఆంధ్ర గెజెటెడ్ ఆఫీసర్లు 12వ తేదీన విధులకు గైరు హాజరయి, ఎన్. జి. ఒ. లకు, విద్యార్థులకు ప్రజలకు వారు జరిపే పోరాటంలో మద్దతు తెలియచేయాలని ఈ సమావేశం పిలుపు నిచ్చింది.

జిల్లాలలో ఈ పోరాటానికి మద్దతు తెల్పటంలో తొలి చర్యగా, ఆంధ్ర గెజెటెడ్ ఆఫీసర్లు 16వ తేదీన, మంగళ ఉమ్మడి క్యాజువల్ లీవు పెట్టటం జరుగుతుందని తెలియచేయ బడింది.

నేడే చివరిరోజు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సమర్పించు

సోవియట్ రష్యాకు చెందిన మొల్డావియన్ జానపద, సంగీత నృత్య ప్రదర్శనములు.

"ప్లూయే రాష్"

(భారత ప్రభుత్వ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమం క్రింద యేర్పాటు చేయబడింది.)

1972 డిసెంబరు 12వ తేది, మంగళవారం.

సా. 6-30 గంటలకు

హైదరాబాద్ - రవీంద్ర భారతిలో

ఈ కార్యక్రమములు జరుగును.

రేట్లు. రు. 10/-, రు. 5/-, రు. 3/-.

అడ్వాన్సు బుకింగ్ రవీంద్ర భారతి వద్ద 12వ తేదీ ఉ. 11 గం. నుండి సా. 6-30 గం. వరకు.

డైరెక్టర్,

సమాచార, పౌరసంబంధ యాంత్రిక శాఖ, హైదరాబాదు.



తెలంగాణా, ఆంధ్ర సిబ్బంది పొంతన అసాధ్యం: నాయకుల ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబర్ 11 : ప్రాంతీయ సంఘాన్ని రద్దు చేయాలని, కాలవ్యవధిని నిర్ణయించాలని కోరుతూ పంచసూత్ర పథకం సమస్యపై రాజీనామా చేస్తామని బెదిరిస్తున్న 9 మంది ఆంధ్ర మంత్రుల ఎత్తుగడలను నిపుణ్యిస్తూ విద్యుచ్ఛక్తి బోర్డు తెలంగాణా ఎన్. జి. వోల ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్‌సింగ్ నిన్న ఒక ప్రకటన చేశారు.

ఆంధ్రమంత్రుల చర్య తెలంగాణాలో పని చేస్తున్న ఆంధ్ర సిబ్బంది మోసాన్ని ప్రతిబింబిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఆంధ్ర ఉద్యోగులతో కలసి ఒకచోట పని చేయడం సాధ్యం కాదు గనుక ప్రత్యేక సచివాలయం, డైరెక్టరేట్‌లు కావాలని తెలంగాణా సిబ్బంది కోరుతున్నారని ఆయన చెప్పారు.

కేంద్రం ఈ బెదిరింపులకు లొంగిపోయి తెలంగాణా ప్రజలకు మరిన్ని అన్యాయాలు చేయగలదేమోనన్న భయం వ్యక్తంచేస్తూ, అది జరక్కముందే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయడం మంచిదని ఆయన పేర్కొన్నారు.

12వ తేదీన జరిగే సమ్మెలో పాల్గొనవలసిందని విద్యుచ్ఛక్తి బోర్డు ఎన్. జి. వో. లకు, గెజిటెడ్ ఆఫీసర్లకు, ఇంజినీర్లకు, కార్మికులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

నిజామాబాద్‌లో ఊరేగింపు

ముల్కీ నిబంధనలను సంపూర్ణంగా అమలు జరపాలని కోరుతూ డిసెంబర్ ఆరవ తేదీన నిజామాబాద్‌లోని ఎన్. జి. వోలు గెజిటెడ్ ఆఫీసర్లు ఊరేగింపు జరిపారు. కాలపరిమితిని నిర్ణయించకుండా, ముల్కీ నిబంధనలు పూర్తిగా అమలుజరపాలని కోరుతూ ఆ తర్వాత ఒకసభ జరిపారు.

నిజామాబాద్‌లోని ఎన్.జి.వోలు డిశంబర్ ఆరవతేదీన కలెక్టరు కార్యాలయంముందు రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు.

విద్యార్థుల అరెస్ట్

విద్యార్థులు ప్రదర్శనలు నిర్వహించి, సి. సుబ్బిరెడ్డి, సి. లక్ష్మణమూర్తి పోలీసులు అక్కడికి తీసుకువెళ్లారు. తెలంగాణా విద్యార్థుల సమస్య కార్యరూపం దాలిస్తే నిర్ణయం హైదరాబాద్‌లో ప్రకటించండి. ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయడానికి నిరసనగా మేము రాష్ట్ర శాసన సభా భవనం ముందు ప్రదర్శనలు జరిపాము. సమావేశ సమయంలో ప్రజలకు జరిపాలని కార్యక్రమాలు ఈ సమావేశంలో ప్రకటించారు.

సిబ్బంది నాయకుల ప్రకటన

తెలంగాణా ఉద్యోగుల కార్యాచరణసంఘం కన్వీనర్ శ్రీ కె. రామకృష్ణారెడ్డి, హైదరాబాద్ ఇంజినీర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఆనంతరెడ్డి, తెలంగాణా ఎన్. జి. వోల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. హెచ్. బస్రీలాల్, తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. వోడయ్య, తెలంగాణా గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం కార్యదర్శి డాక్టర్ నందనసింగ్, సంయుక్త కార్యదర్శి శ్రీ రాజలింగం, తెలంగాణా ప్రభుత్వ పంచాయతీరాజ్య అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. కృష్ణారెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

"తెలంగాణా గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల కార్యాచరణ సంఘం సభ్యులు 10వ తేదీన ఇక్కడ సమావేశమై, పంచసూత్ర పథకానికి, ముల్కీ నిబంధనల పరిధిని సంకుచితపరిచే సంకల్పంతో తలపెట్టిన కొత్త శాసనానికి నిరసనగా 12వ తేదీన సమ్మె జరపాలని నిర్ణయించారు. సమ్మెలో పాల్గొని దానిని సంపూర్ణంగా విజయవంతం చేయవలసిందని తెలంగాణాలోని గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, డాక్టర్లు, అధ్యాపకులు, నాల్గవ తరగతి ఉద్యోగులు, తదితర ఉద్యోగులకు విజ్ఞప్తి చేస్తున్నాము. 12వ తేదీ సాయంత్రం లంగరంపోరు, జిల్లా, తాలూకా స్థాయిల్లోను ఊరేగింపులు జరుగుతాయి."

ముఖ్యమంత్రికి రాజారెడ్డి తంతి

ప్రధాని ప్రకటించిన పంచసూత్ర పథకం ప్రయోజనకరం కాదని, అయితే దానిని అమలుపరిచి సమస్యను పరిష్కరించడం సాధ్యమని తెలుపుతూ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు నిజామాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. రాజారెడ్డి తంతి పంపారు.

బీమ్‌గల్ సమితి అధ్యక్షుని ప్రకటన

ప్రధాని ప్రకటించిన పంచసూత్ర పథకం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యుత్తమమైనదని, రాష్ట్ర సమైక్యాన్ని కాపాడాలంటే దయచేసి ప్రాంతాల ప్రజలు ఆందోళనను విరమించి, ఈ పథకాన్ని ఆమోదించాలని బీమ్‌గల్ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ మురళీమనోహర రెడ్డి పేర్కొన్నారు.



సినిమా ప్రకటనలు తప్పక చూడండి









Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.